మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
గురువారం - 14 - మే - 2026 : పేజీలు 8

# నేడు నారా లోకేష్ పర్యటన

➲ బత్తలపల్లిలో ఆర్డిటి ఆసుపత్రి సందర్శన ➲ అనంతలో టిడిపి కార్యకర్తలతో సమావేశం



**అనంతపురం. మే 13 మనం న్యూస్ ప్రతినిధి:** రాష్ట్ర విద్యా శాఖ మంత్రి తెలుగు దేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ జిల్లా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఈనెల 14వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు ఆయన ఉండవల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరి 10 15 గంటలకు వెలగ పూడి లోని రాష్ట్ర సచివాలయానికి చేరు కుంటారు. 10.30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకూ

మిగతా 2లో

# దగ్గుబాటికి అగ్నిపరీక్ష..!



నారా లోకేష్ అర్బన్ పర్యటనకు సంబంధించి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కనిపించని పలువురు సీనియర్లు, పార్టీ పదవులు పొందిన వారు



- పార్టీ నేతల సమావేశంపై సర్వత్ర ఉత్కంఠ
- ఎవరికి వారు ఆధారాలతో ఫిర్యాదులకు సన్నద్ధం
- దూరం దూరంగా పార్టీ కార్యక్రమాలకు పలువురు సీనియర్లు, పదవులు పొందినవారు
- అర్బన్‌లో 3గ్రూపులుగా తెదేపా రాజకీయలు
- యువ కార్యకర్తలే ఆసరాగా ఎమ్మెల్యే అడుగులు
- అందర్నీ కలుపుకొని పోవడంలో వివక్ష అంటూ విమర్శలు
- దిసభ్య కమిటీ ఏర్పడుతోందంటూ అధికారంలోని విపక్షం సెటైర్లు
- రెండున్నర గంటపాటు సమావేశం రాత్రి బస కూడా అనంతలోనే
- యువ నేత లోకేష్ రాక రాజకీయ సమీకరణల పట్ల ఆసక్తిగా అనంతప్రజానీకం

**అనంతపురం, మే 13 మనంన్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి తనయుడు, యువ నేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ నేటి అనంతపురం అర్బన్ పర్యటన, తెదేపా నాయకులు , కార్యకర్తలతో సమావేశం సర్వత్ర ఆసక్తిని సంతరించుకుంది. ఈ రాత్రి సమావేశం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంక టేశ్వర ప్రసాద్ కు అగ్నిపరీక్షే అని అదే పార్టీలోని పలువురు సీనియర్లు,పార్టీ కార్యకర్తలు ఎవ రికి వారు తమ అభిప్రా యాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఆయన వద్ద ఎన్నికల ముందు ఎవరైతే పని చేశారో వారిలో సగానికి పైగా దూరం దూరంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారన్న ఆరోపణలు వ్యక్తమవు తున్నాయి. అర్బన్ రాజకీయాలు, అభివృద్ధికి సంబ ంధించి సీని యర్ల సలహాలు, సూ చనలను తీసుకోకుండాఅర్బన్ లోని యువ కార్యకర్తలే ఆసరాగా ముందుకు పోతున్నారన్న ఆరోపణలు ఉన్నా యి. దీనికితోడుఅర్బన్ పరిధిలోని



లోకేష్ పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, పార్టీ కార్యకర్తలు,నాయకులు.

మిగతా 2లో

# దళితుల ఆత్మగౌరవంపై దాడి



- బహుజన సమాజ్ పార్టీ (బిస్‌పి)తో పాటు ప్రజా, కుల, విద్యార్థి, విలేకరి సంఘాల నాయకుల ఆగ్రహం
- వాహనాలు, సెల్‌ఫోన్లు సీజ్ చేయకపోవడం, సీసీటీవీ ఫుటేజ్ స్వాధీనం చేసుకోకపోవడం పోలీసుల పక్షపాత వైఖరికి నిదర్శనం
- మనీషా నాయర్‌తో పాటు దాడి చేసిన అందరిని అరెస్ట్ చేయాలనీ వినతి

**అనంతపురం, మే 13 మనం న్యూస్ :** అనంతపురం జిల్లాలో సీని యర్ విలేకరి కొత్తూరు లక్ష్మీ నారాయణ కుటుంబంపై జరి గిన దాడిని బహుజన సమాజ్ పార్టీ (బిస్‌పి )తో పాటు ప్రజా, కుల,విద్యార్థి,విలేకరి సంఘాల నాయకులు తీవ్రంగా ఖండిం చారు. ఈ ఘటన దళితుల ఆత్మగౌరవంపై జరిగిన దాడిగా వారు అభివర్ణించారు.వారి వివరాల ప్రకారం.. ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కొత్తూరు లక్ష్మీనారాయణ ఇంటిపై శ్రీ గీతం కాలేజీ చైర్మన్ మనీషా నాయర్, ఆమె తండ్రి ఆధ్వర్యంలో సుమారు పది మంది రౌడీలు రెండు వాహ నాల్లో వచ్చి దౌర్జన్యంగా దాడికి పాల్ప డ్డారని ఆరోపించారు. ఈ ఘటనలో లక్ష్మీనారాయణతో పాటు ఆయన భార్య, మైనర్ కుమారుడిపై కూడా తీవ్రంగా దాడి చేసి చంపేస్తామని బెదిరించారని పేర్కొన్నారు. ఘటన జరిగి పది రోజులు గడిచినా పోలీ సులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, కేవలం బెయిలబుల్ సెక్షన్లలో మాత్రమే కేసు నమోదు చేశారని విమర్శించారు. నిందితులు ఉపయో గించిన వాహనాలు, సెల్‌ఫోన్లు సీజ్ చేయకపోవడం, సీసీటీవీ ఫుటేజ్ స్వాధీనం చేసుకోకపోవడం పోలీసుల పక్షపాత వైఖరికి నిదర్శనమని ఆరోపించారు. ఇది ఒక్క వ్యక్తిపై జరిగిన దాడి కాదని, అనంతపురం జిల్లాలోని దళితుల ఆత్మగౌరవంపై జరిగిన దాడిగా భావిస్తున్నామని నాయకులు పేర్కొన్నారు. దళితుల రక్షణలో ప్రభుత్వం, పోలీసులు విఫలమయ్యారని మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు పలు డిమాండ్లు చేశారు. నిందితులపై నాన్- బెయి లబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలని, దాడికి ఉపయో గించిన వాహనాలు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిష్పక్షపాత విచారణ జరపాలని కోరారు. అలాగే కొత్తూరు లక్ష్మీనారా యణ కుటుంబానికి తక్షణ భద్రత కల్పించాలని, జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ స్థాయిలో సమీక్ష నిర్వహిం చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం తమ వైఖరిని మార్చుకోకపోతేదళితులఆత్మ గౌరవం కోసం భారీ ఉద్యమానికి దిగు తామని హెచ్చరి ంచారు అనంతరం (డిఐజి )సిమోజీని కలసి

మిగతా 2లో





# మహిళా వ్యాపారవేత్తలుగా తయారు కావాలి

మహిళా సంఘాల యానిమేటర్లకు సెల్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు



మిగతా 2లో

**కళ్యాణదుర్గం టౌన్ మే 13 మనంన్యూస్ :** ప్రతికుటుంబంనుంచి ఒక మహిళ వ్యాపా రవేత్తగా తయారు అయ్యి కుటుంబానికి ఆర్థిక స్థిరత్వం సాధించాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు ప్రజావేదిక నందు సెర్ప్ పీడి శైలజ ఆధ్వర్యంలో వీఓఏ గ్రామ సం ఘాల యాని మేటర్లకు స్మార్ట్ ఫోన్లను పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పాల్గొని ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రిడ్వాక్రా సంఘాల ఏర్పాటుకు ఆద్యుడు చంద్రబాబు నాయుడు చిత్రపటానికి మహిళలతో కలసి పాలా భిషేకం చెసి అనం తరం స్మార్ట్ ఫోన్లను నియోజక వర్గంలోని 209 మందికి పంపిణీ చేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు

# 23 నెలల్లో రూ.3.61 లక్షల కోట్ల అప్పు



**అనంతపురం, మే 13 మనం న్యూస్ ప్రతినిధి :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రికార్డు స్థాయిలో 23 నెలల్లోనే రూ.3.61 లక్షల కోట్లు అప్పు చేశారని.. ఆ డబ్బు ఎక్కడ ఖర్చు చేశారో ప్రజలకు తెలియజేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ అప్పులపై

మిగతా 2లో

- కూటమి ప్రభుత్వ అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- ఎండిపోతున్న పంటలకు రక్షకతడులు అందించి రైతుల్ని ఆదుకోండి
- హంద్రీనీవా కాలువను వెడల్పు చేసి ఆయకట్టును స్థిరీకరించండి
- అనంతలో నేషనల్ హైవే పనులు పూర్తి చేసి కేంద్ర నిధులు వెనక్కి వెళ్లకుండా చూడండి
- సమావేశంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంతవెంకటరామిరెడ్డి

# దగ్గుబాటికి అగ్నిపరీక్ష..!

తెలుగుదేశం పార్టీ మూడు గ్రూపులుగా విడిపోయిన ఒక్కటిగా కలిపేందుకు ఎమ్మెల్యే ఏ ప్రయత్నాలు చేయడం లేదనీ సొంత కార్యకర్తల నుండే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇది ఇలా ఉంటే ఓ మాజీ ఎమ్మెల్యే వర్గం, ఇటీవల పదవి పొందిన మార్కెట్ యార్డ్ చైర్మన్ వర్గం తమదైన రీతిలో కొన్ని ఆధారాలతో యువనేత నారా లోకేష్ కు ఫిర్యాదు చేసేందుకు కొందరు యువ, సీనియర్ ఎమ్మెల్యేలతో ఇప్పటికే మంతనాలు జరిపారని, ఆ ఎమ్మెల్యేల అండదండతోనే అర్బన్ ఎమ్మెల్యే ప్రసాద్ పై ఫిర్యాదుపై యువనేత వద్ద ఫిర్యాదు చేసేందుకు కూడా సమాయత్నం అవుతున్నారని తెలిసింది. ఇదిలా ఉంటే ఈ రెండేళ్ల వ్యవధిలో అర్బన్‌లోచోటుచేసుకున్న రాజకీయ పరిణామాలను గుర్తు చేస్తూ ప్రసాద్ కు పక్కనే ఉన్నవారు పలు కేసుల్లో ఇరుక్కొని జైలు పాలు కావడం, వారిని కూడా కాపాడుకోలేని స్థితిలో ఉన్న ఎమ్మెల్యే పార్టీ కార్యకర్తలకు ఏమి న్యాయం చేస్తాడు అన్నట్లుగా అదే అధికార పార్టీలోనే విపక్ష పాత్ర పోషిస్తున్న మరికొందరు సెటైర్లు విసురుతూ యువనేతనారాలోకేష్, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటినీ సక్రమ మార్గంలో నడిపించేందుకే వస్తున్నాడని,



ఒకానొక తరుణంలో ద్విసభ్య కమి టీని కూడా ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నారని ఎవరికి వారు వారి అభిప్రాయాలను పలువురితో చర్చించుకోవడం మనం కంట పడింది. అయితే ఏదేమైనా నేటి నారా లోకేష్ రాక అదే రాత్రి 7 గంటల 30 నిమిషాలనుండి 9గంటల వరకు జరిగే కార్యకర్తల సమావేశం. రాత్రి అనంతలోనే బస చేయడంపైనే నేడు సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. ఏవైనా అనంతపురం అర్బన్ పరిధిలో రాజకీయ సమీకరణల, చలనాలు జరుగుతు న్నాయా అన్నట్లుగా అనంత ప్రజానీకం సైతం ఆసక్తిగా నారా లోకేష్ రాక పట్ల, కార్యకర్తలతో ఆయన చర్చించే అంశాల పట్ల సర్వత్ర ఆసక్తిగా దగ్గుబాటికి ఇది అగ్ని పరిక్షేనా అన్నట్లుగా అసలు ఏం జరుగుతుందో తెలుసుకునేందుకు ఆత్రుతగా ఉన్నారని తెలుస్తోంది.

# మహిళా వ్యాపారవేత్తలుగా తయారు కావాలి

దమాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదేళ్లు మహిళా సంఘాలకు అందించే స్త్రీనిది రుణాలను మహిళా సంఘాలకు కాకుండా రాజకీయ ఒత్తిళ్లతో ఇతరులు ఇష్టానుసారంగా వాడుకుని వాటిని తిరిగి చెల్లించకపోవడంతో నియోజకవర్గలోని ఐదు మండలాలను స్త్రీనిది ఋణాలు ఇవ్వకుండా బ్లాక్ లిస్ట్‌లో ఉంచారని అన్నారు..ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఒక కుటుంబం ఒక వ్యాపారవేత్త తయారు చేయడం కోసం తాము ప్రోత్సాహం అందిస్తామని, దేశంలోనే మొట్టమొదటి సారి మహిళా సంఘాలను ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే దక్కు తుందని, నేడు మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అదే పొదుపును ఇప్పుడు చేసి రాష్ట్రాలను, కాపాడుకోవాలని సూచించారని, ఏ ఒక్కరు కూడా బంగారం కానీ అనవసరపు వస్తువులు కొనకుండా డబ్బు ఆదా చేసుకోవాలని చెప్పడం గొప్ప విషయమన్నారు.. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 200 కోట్ల రూపాయలు సంఘాలకు ఋణాలు ఇచ్చారని దీనిని 500 కోట్ల రూపాయలు ఇచ్చేలా చూడాలని,స్మార్ట్ ఫోన్ల ద్వారా ప్రజలకు సక్రమంగా పనులు చేయాలని అంతేకాని వాటిని ఇంటి అవసరానికో లేక పిల్లలు ఆడుకోవడానికో ఇచ్చి పిల్లలచదువులనుపాడుచేయకూడని అన్నారు.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ ప్రధానమంత్రి కి ఆదర్శంగా పనిచేస్తున్నా రని వారిని గుర్తించి వారి ఇంటికి ఏకంగా దేశ ప్రధాని విచ్చేసి పరమార్శించడం గొప్ప విషయమ న్నారు.. గడిచిన ఐదేళ్లు జగన్ రెడ్డి విధ్వంశ పాలన అందించారని,కళ్యాణదుర్గం నియోజవర్గంలో మంత్రిగా ఉన్న ఉషశ్రీకూడాఎక్కడా కూడా అధికా రులతో సమన్వయం చేసుకునిమహిళా సంఘాలతో సమావేశాలు నిర్వహించకుండా కేవలం అక్రమ సంపాదనపై ధ్రుష్టి పెట్టారని స్త్రీనిది విషయం అసలు పట్టించుకోలేదన్నారు అందుకే నాటి నుంచి నేటి వరకు నియోజకవర్గలోని అన్ని మండలాలను బ్లాక్ లిస్టో ఉంచారని, నేడు రెండు మండలాలు కంబదూరు, కళ్యాణదుర్గం మండలాలను బ్లాక్ లిస్ట్ నుంచి తొలగించి ఒక్కో మండలానికి స్త్రీనిది ద్వారా 40 లక్షల రూపాయలు ఋణాలు ఇవ్వనున్నారని తెలిపారు.. అనంతరం కంబదూరు, కుందుర్పి, శెట్టూరు మండలాలకు ఒక్కో యూనిట్ ఎగ్ కార్ట్ బండ్లను నెక్(నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ) వారు ఉచితంగా అందించిన బండ్లను రిబ్బన్ కత్తరించి లాంచనంగా ప్రారంభించారు..

# 23 నెలల్లో రూ.3.61 లక్షల కోట్ల అప్పు

మొదటిపేజీ తరువాయి...

శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. బుధవారం అనంతపురంలోని హెచ్ఎల్సీ కాలనీలో ఉన్న వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్ జగన్ సీఎంగా ఉన్న సమయంలో రూ.3.32 లక్షల కోట్లు అప్పు చేస్తే రూ.10 లక్షలు చేశారంటూ దుష్ప్రచారం చేశారన్నారు.వైసీపీ ఐదేళ్ల పాలనలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, డీబీటీ ద్వారానే రూ.2.73 లక్షల కోట్లు అందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నాన్ డీబీటీతో కలుపుకుంటే రూ.4.58 కోట్లు ప్రజలకు లబ్ధి కలిగిందన్నారు. కానీ చంద్రబాబు సీఎం అయ్యాక 23 నెలల్లోనే రూ.3.61 లక్షల కోట్లు అప్పు చేశారన్నారు. వైఎస్ జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు సూపర్‌సిక్స్ హామీలు అమలు చేస్తామని ఎన్నికల సమయంలో చెప్పి.. ఇప్పుడు గత ప్రభుత్వంలో అమలైన పథకాలను కూడా నిలిపివేశారన్నారు. సూపర్ సిక్స్‌లోని నిరుద్యోగ భృతి, 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామన్న హామీని కూడా అమలు చేయలేదన్నారు. మరోవైపు ఆరోగ్యశ్రీ వ్యవస్థ పూర్తిగా నీరుగారిపోయిందని, నెట్‌వర్క్ ఆస్పత్రులకు బకాయిలు చెల్లించక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అప్పుగా తెచ్చిన డబ్బులన్నీ ఎక్కడికి వెళ్తున్నాయని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం పోలీసు శాఖను అడ్డుపెట్టుకొని పరిపాలన సాగిస్తోందన్నారు. రాష్ట్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోందన్నారు. ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్నా జిల్లాలో రైతాంగ సమస్యలపై ప్రజాప్రతినిధులు కనీస సమీక్ష కూడా నిర్వహించడం లేదన్నారు. హంద్రీనీవా కాలువను 11 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో విస్తరించాలని కోరారు. శ్రీశైలం ప్రాజెక్ట్‌లో 780 అడుగుల నుంచే రోజుకు 7 టీఎంసీలకు తెలంగాణ తీసుకెళ్తోందన్నారు. 11 వేల క్యూసెక్కులతో హంద్రీనీవాను విస్తరిస్తే 40 రోజుల్లో 40 టీఎంసీలను తీసుకెళ్లే అవకాశం ఉంటుందన్నారు. 2012 నుంచి కృష్ణా జలాలు వస్తున్నా ఆయకట్టుకు నీరందించలేని పరిస్థితి ఉందన్నారు. తక్షణం ఆయకట్టును స్థిరీకరించి 3.50 లక్షల ఎకరాలకు నీరందించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో విచ్చలవిడిగా అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని, జిల్లా కేంద్రమైన అనంతపురంలోనే శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. అమరావతి చంద్రబాబుకు క్రెడిట్ కార్డుగా మారిందని విమర్శించారు. 2014 నుంచి 2019 వరకు తాత్కాలిక సచివాలయం, హైకోర్టు పేరుతో నిధులు దోపిడీ చేశారని, ఇప్పుడు కూడా అమరావతిలో అభివృద్ధి పేరుతో దోపిడీ కొనసాగుతోందన్నారు. జిల్లాలో ఎండిపోతున్న పంటలకు రక్షకతడులు అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 70 మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఆ కుటుంబాలకు రూ.7 లక్షలు చొప్పున ఆర్థిక సాయం అందించాలన్నారు. కేంద్ర నిధులు వెనక్కి వెళ్లకుండా చూడండి.... వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో అనంతపురం నగరంలో కేంద్ర ప్రభుత్వ సహకారం, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చొరవతో రూ.310 కోట్లతో పంగల్ రోడ్డు నుంచి బళ్లారి బైపాస్ వరకు నాలుగు లైన్ల విస్తరణ చేపట్టినట్లు అనంత వెంకటామిరెడ్డి తెలిపారు. బ్రిడ్జి, రోడ్డు పనులు పూర్తి చేశామన్నారు. కొన్ని చోట్ల భూసేకరణకు సంబంధించి మొదట్లో కేంద్రం నిధులు ఇవ్వకపోవడంతో ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రి గడ్కరీ, ఇతర అధికారులను కలిసి ఒప్పించామని తెలిపారు. ఇందులో భాగంగా టవర్ క్లాక్ వద్ద సర్వీస్ రోడ్డు, సప్తగిరి సర్కిల్ అభివృద్ధికి ప్రత్యేకంగా రూ.40 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఎన్నికలకు ముందే టవర్ క్లాక్ వద్ద సర్వీస్ రోడ్డు పూర్తి చేశామని గుర్తు చేశారు. అయితే ఎన్నికల తర్వాత సప్తగిరి సర్కిల్ అభివృద్ధి పనులు నిలిచిపోయాయని తెలిపారు. రెండేళ్లయినా పట్టించుకునే వారు లేరన్నారు. ఈ నేపథ్యంలో కేంద్రం మంజూరు చేసిన నిధులు వెనక్కువెళ్లిపోయే పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఈ విషయంపై గతంలోనే కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఎన్‌హెచ్ అధికారులుతో తాను మాట్లాడినట్లు చెప్పారు. పనులు చేపట్టి నిధులు వెనక్కి వెళ్లిపోకుండా చూస్తామని అధికారులు చెప్పినా ఆ తర్వాత ఎలాంటి పురోగతి లేదని తెలిపారు. తక్షణం జిల్లా అధికారులు చొరవ తీసుకుని ఉన్న నిధులు వినియోగించి అభివృద్ధి పనులు చేయాలని అనంత వెంకటరామిరెడ్డి కోరారు.

# దళితుల ఆత్మగౌరవంపై దాడి

మనీషా నాయర్ తో పాటు దాడిచేసిన నీదితులు అందరిని అరెస్ట్ చేయాలనీ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చింధనూరు నాగరాజు, గద్దల నాగభూషణం,దశ్రీనివాసరావు, ఎల్లన్న,అడ్వకేట్ హరిప్రసాద్,ప్రభాకర్, తిరుమల్య,మందల రమేష్, చంద్ర ఎమ్మార్పీఎస్, బానాసి శీనా ఎమ్మార్పీఎస్, మద్దెల చెరువు మల్లి ఎస్సీ ఎస్టీ సమాఖ్య, లక్ష్మీనారాయణ, రాజు పాల్గొన్నారు.













# నేడు నారా లోకేష్ పర్యటన

పలుకార్యక్రమాలలోపాల్గొంటారు. మధ్యాహ్నం రెండు గంటలకు బయలుదేరి 2.50 గంటలకు గన్నవరం ఎయిర్పోర్ట్ చేరుకుంటారు. 3 గంటలకు అక్కడి నుంచివిమానంలో బయలుదేరి 3:45 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ 15 నిమిషాల విరామం అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు పుట్టపర్తి ఎయిర్పోర్ట్ నుంచి రోడ్డు మార్గాన కారులో 5:15 గంటలకు బత్తలపల్లి లోని ఆర్డిటి ఆసుపత్రికి చేరుకుంటారు.సాయంత్రం 5.15 నుండి 6.15 వరకూ గంటపాటు ఆర్డిటి ఆసుపత్రిని సందర్శిస్తారు. ఆస్పత్రిలోని వైద్య సేవలను అడిగి తెలుసుకుంటారు. అక్కడి నుంచి 6.15 గంటలకు బయలుదేరి రాత్రి 7 గంటలకు అనంతపురం శ్రీనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశం వేదికకు చేరుకుంటారు. రాత్రి 10 గంటల వరకు టిడిపి కార్యకర్తల సమావేశం జరుగుతుంది. రాత్రికి శ్రీనగర్ కాలనీలోనే బస చేస్తారు. శుక్రవారం పర్యటన ఖరారు కాలేదు.

# ప్రభుత్వ బడుల్లో పిల్లలను చేర్పిద్దాం వారి భవిష్యత్తుకు బాటలు వేద్దాం



## బడిపిలుస్తోంది కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు

**కళ్యాణదుర్గం టౌన్ మే 13 మనంన్యూస్ :** ప్రభుత్వ బడులకు కార్పొరేట్ స్థాయి అందించిన ఘనత మన యువ నాయకుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నేడు రాష్ట్రంలో పనిచేస్తున్నాయని కార్పొరేట్ స్థాయిలో నేడు పది ఫలితాలు సాధించడం చాలా గొప్ప విషయమని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు..నేడు కళ్యాణదుర్గం పట్టణం 7వ వార్డులోని ప్రభుత్వ పాఠశాలలో బడి పిలుస్తోంది కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు , డీఈఓ ప్రసాద్ బాబు, సర్వశిక్షాఅభియాన్ పీడీ శైలజ పాల్గొన్నారు..బడిపిలుస్తోంది కార్యక్రమం జలో భాగంగా నేడు 20 మంది చిన్నారులు అడ్మిషన్ పొందారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ బడులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మెరుగైన విద్యను అందించేలా చూస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కిట్ ద్వారా నాణ్యమైన బట్టలు, పుస్తకాలు, బ్యాగు షూష్, బెల్ట్, సాక్స్, సన్న బియ్యంతో ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, ఎంతమంది చదువుతున్న అంతమందికి తల్లికి వందనం ఇవ్వడం ద్వారా, ప్రత్యేకంగా పాఠశాలల్లో వంద రోజుల ప్రణాళిక ద్వారా తల్లిదండ్రులలో పిల్లల్లో చదువు పట్ల శ్రద్ధ పెరిగి కార్పొరేట్ స్థాయికి దీటుగా పదవ తరగతిలో ఫలితాలు సాధించారని పేర్కొన్నారు..విద్యాశాఖ అధికారులు ప్రతి నిత్యం పాఠశాలలను తనిఖీ చేయడం విద్యార్థులు చదువుకు దూరం కాకుండా చూడటం, ఉపాధ్యాయులు కూడా ఎప్పటికప్పుడు విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి మరింత మెరుగైన ఫలితాలు సాధించేందు కోసం పనిచేయాలని నియోజకవర్గంలో ఉన్న 9, 10, ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు పాఠశాల, కళాశాలకు వెళ్లేందుకు అనువుగా ఎస్సార్సీ ట్రస్ట్ ద్వారా వచ్చే మూడు నెలల్లోగా ఉచితంగా సైకిల్స్ అందించి వారి చదువు కొనసాగించేందుకు ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు.

# ద్విచక్ర వాహనాల దొంగలు అరెస్ట్..



## ఆరు మోటార్‌సైకిళ్లు స్వాధీనం...

**ధర్మవరం అర్బన్ మే 13,మనం న్యూస్ :** అనంతపురం జిల్లా ధర్మవరం పట్టణ పరిసర ప్రాంతాల్లో వరుసగా ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి ఆరు మోటార్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు టూ టౌన్ సీఐ రెడ్డప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలనుఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టినట్లు చెప్పారు. దర్యాప్తులోఅనంతపురంపట్టణంలోని ఇటుకలపల్లికి చెందిన చాకలి మధు, కదిరి పట్టణానికి చెందిన షేక్ ముబారక్‌ను అరెస్టు చేసినట్లు వెల్లడించారు. నిందితులు పాత మోటార్‌సైకిళ్లు, బలహీనమైన లేదా చెడిపోయిన లాకులు ఉన్న వాహనాలను లక్ష్యంగా చేసుకుని, డూప్లికేట్ డమ్మీ కీలు తయారు చేసుకుని దొంగతనాలకు పాల్పడేవారని తెలిపారు. అనంతరం వాటిని ఇతర ప్రాంతాల్లో విక్రయించి అక్రమంగా డబ్బులు సంపాదించేవారని చెప్పారు. జల్సాలకు అలవాటు పడి ఈ తరహా నేరాలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలిందన్నారు. అదేవిధంగా ధర్మవరం మాత్రమే కాకుండా పలు ప్రాంతాల్లో నమోదైన కేసుల్లో కూడా నిందితుల ప్రమేయం ఉన్నట్లు గుర్తించినట్లు సీఐ వివరించారు. ప్రజలకు సూచనలు చేస్తూ, తమ వాహనాలను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని, బయట పార్క్ చేసే ద్విచక్ర వాహనాలకు చైన్ లాక్‌తో పాటు రెండు చక్రాలను కూడా లాక్ చేయాలని సూచించారు. ప్రతి వాహనానికి జీపీఎస్ ట్రాకింగ్ సదుపాయం ఉపయోగించుకోవాలని తెలిపారు. చట్టపరమైన పత్రాలు లేని వాహనాలను కొనుగోలు చేయవద్దని, తక్కువ ధరకు అనుమానాస్పదంగా వాహనాలు అమ్మేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

# ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులను విజయవంతం చేయాలి



## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పోతులయ్య పిలుపు

**ధర్మవరం అర్బన్ మే 13 మనం న్యూస్ :** మే 17, 18, 19 తేదీలలో తణుకులో నిర్వహించనున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పోతులయ్య విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పట్టణంలోని స్పందన హాస్పిటల్ ఆవరణంలో డాక్టర్ బషీర్ ఆధ్వర్యంలో శిక్షణా తరగతులకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం పోతులయ్య మాట్లాడుతూ, ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు, మెస్ ఛార్జీలు పెంచాలని కోరారు.జీవో నెంబర్ 77ను రద్దు చేసి ఉన్నత విద్యను పరిరక్షించాలని అన్నారు. సోషలిజం, శాంతి, అభ్యుదయ లక్ష్యాలతో 1951 జూన్ 25న నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన విద్యార్థి ఉద్యమ సంస్థే ఏఐఎస్ఎఫ్ అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి విద్యార్థి సంఘ ప్రతినిధులు ఈ శిక్షణా తరగతులకు హాజరుకానున్నట్లుచెప్పారు.రాష్ట్రంలోనూతనంగా మంజూరైన 17మెడికల్‌కళాశాలలను పీపీపీ విధానంలో నిర్వహించాలన్న ప్రభుత్వ నిర్ణయం పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపుతుందనిఆందోళనవ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాల్లో విద్యా ర్థులు అనేక సమస్యలతో జీవిస్తున్నారని పేర్కొ న్నారు. ముఖ్యంగా దాదాపు 50 శాతం హాస్టళ్లు అద్దె భవనాల్లో కొనసాగుతున్నందున తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస మౌలిక సదుపాయాలు కూడాఅందుబాటులోలేవనిఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలోరాష్ట్ర నాయకులు జగదీష్, బాలు, చిన్న,శ్యాంకుమార్ పాల్గొన్నారు. విద్యార్థులందరూ అధిక సంఖ్యలో హాజరై శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని నాయకులు కోరారు.

# పరిశుభ్రత తప్పక పాటించాలి



## – జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు

**ఆత్మకూరు మే 13 మనం న్యూస్ :** ప్రజలు పరిశుభ్రత తప్పక పాటించాలని జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు పేర్కొన్నాడు బుధవారం మండల కేంద్రం ఆత్మకూరులో జరుగుతున్న స్వచ్ఛభారత్ కార్యక్రమంలో డిపిఓ హాజరై సందర్శించారు పరిసర ప్రాంతాలను స్థానిక అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ ప్రజలు రోడ్లపై మురికి కాలువల్లో చెత్తను వేయకూడదని తెలిపారు ఇళ్ల వద్దకే వచ్చు పంచాయతీ వాహనంలో తడి చెత్త పొడి చెత్త విడివిడిగా ఇవ్వాలని గ్రామపంచాయతీ వారికి సహకరించాలని తెలియజేశారు కుడి చెత్తను ఇళ్ల వద్దనే సేకరించే కొరకు ప్రభుత్వం స్వచ్ఛ రతం నడుస్తుందని గ్రామానికి వచ్చినప్పుడు వారి ఇల్లు వద్ద నిలువ చేసిన పొడి చెత్త అయినా వాటర్ బాటిళ్లు అట్టపెట్టెలు మొదలగు వాటిని కొనుగోలు చేసి దానికి సరిపడు మొత్తానికి నిత్యవసర సరుకులు గోధుమ పిండి బేడలు సోపులు మొదలగు నవి ప్రజలకు అందజేస్తారని పొడిచెత్తనే పడేయకుండా దాని ద్వారా ఆదాయం పొందవచ్చు అన్నారు ప్రజల నుండి అభిప్రాయ శాఖ కొరకు విఆర్ఎస్ కాల్స్ ఫోన్ నందు వస్తున్నాయని ప్రజలు ప్రభుత్వం అందించే సేవలు సంతృప్తికరంగా ఉన్న సెల్‌ఫోన్ కీప్యాడ్‌లో ఒకటి నొక్కి వారి సంతృప్తిని తెలియజేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనరసింహ డిప్యూటీ ఎంపీడీవో సాదిక్వలి గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు సచివాలయ సిబ్బంది టిడిపి నాయకులు మూడిన్న ఆదెప్ప రామ్ దాసు హక్కులన్నా బాగున్నారు

# కవి సమ్మేళనంతో గృహ ప్రవేశం



**అనంతపురం. మే 13 మనంన్యూస్ ప్రతినిధి:** కవి సమ్మేళనంతో గృహ ప్రవేశం చేశారు.కొత్త ఇంటి గోడలు కేవలం ఇటుకల సముదాయంతో మాత్రమే నిర్మితం కాకుండా నిత్యం శ్రమించే శ్రమజీవుల చెమట చుక్కలతో గది గోడలను తడిపిన అభ్యుదయ భావాలు, మంచి ఆలోచనలు పెంచడానికి అవసరమవుతాయని జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు కొత్తపల్లి సురేష్ అన్నారు. స్థానిక వేణుగోపాల్ నగర్ లోని జిరసం జిల్లా ప్రధాన కార్యదర్శి కోటిగారి వన్నప్ప నిర్మించిన ఇంటికి బుధవారం గృహ ప్రవేశం జరిగింది. ఈ సందర్భంగా తన స్వగృహంలో జిరసం నిర్వహణలో కవి సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రక్తదాతల సంఘం కన్వీనర్, ప్రముఖ హాస్య కథా రచయిత తరిమెల అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ గృహప్రవేశ వేడుకలు ఆడంబరాలకు పరిమితం చేయకుండా సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం వలన సమాజానికి మరింత మంచి దిశానిర్దేశం అవుతుందన్నారు.ఇల్లు కట్టడం ఒక అవసరమైతే ఆ ఇంటిలో మంచి ఆలోచనలు పెంచడం సమాజానికి ఎంతో అవసరమన్నారు.ఈ సందర్భంగా కవులు కొత్తపల్లి సురేష్,మధుర శ్రీ, షేక్ రియాజుద్దీన్ అహ్మద్, జూటూర్ షరీఫ్,అశ్వర్థరెడ్డి, గోసల నారాయణస్వామి, తెలుగు వెలుగు సాహితీ సామాజిక సంస్థ ప్రతినిధి టీవీ. రెడ్డి, గుడిపాటి సూర్యం, తదితరులు తమ కవిత గానంతో సమానత్వం, మానవత్వం, శ్రమజీవుల గౌరవం, సాహిత్య బాధ్యత,కుటుంబ బంధాలు, ప్రకృతి పరిరక్షణ వంటి అంశాలపై తమ కవిత్వాలను ఆవిష్కరించారు. కవితా గానం చేసిన కవులను సత్కరిస్తూ పుస్తకాలను జ్ఞాపికలుగా అందించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు కోటిగారి వన్నప్పను శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో సహ ఉద్యోగులు,బంధుమిత్రులు, సాహిత్య ప్రియులు పాల్గొన్నారు.

# మహిళ చట్టాలపై అవగాహన కార్యక్రమం



**చెన్నేకొత్తపల్లి మే 13 మనంన్యూస్ :** మండల కేంద్రము నందు ఉన్న టింబక్టు కలెక్టివ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో నిర్వహిస్తున్న మహాశక్తి సొసైటీ ఆధ్వర్యంలో ఆదిశక్తి సొసైటీ అధ్యక్షురాలు అస్వర్తమ్మ ఆధ్వర్యంలో కేంద్రం నందు మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో భాగంగా మహిళలపై గృహహింస చట్టాలపై అవగాహన కల్పించారు, అలాగే ఒక నాటికను ప్రదర్శించారు. హింసకు గురి అవుతున్న మహిళల కు చట్టాలను ఎలా వినియోగించుకోవాలనీ వివరించారు. ఈ కార్యక్రమంలో మహాశక్తి గౌరీ, లీగల్ ఎయిడ్ కమిటీ, ఆదిశక్తి పాలకవర్గం సభ్యులు, మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైసిపి నాయకుడి నూతన గృహప్రవేశంలో పాల్గొన్న గుడ్డం వేణు రెడ్డి

**లేపాక్షి మే 13 (మనంన్యూస్) :** నేడు లేపాక్షి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన వైసిపినాయకుడు లక్ష్మీనారాయణ రెడ్డి నూతన గృహప్రవేశ వేడుకలలో హిందూపురం “నియోజకవర్గ ముఖ్యనేత“ గుడ్డంవేణురెడ్డి పాల్గొనడం జరిగింది.లేపాక్షి మండల వైస్ఎంపీపీ అంజనరెడ్డి,లేపాక్షి మండల కన్వీనర్సయ్యద్‌ని లేపాక్షి మండల వైఎస్ఆర్సిపికార్యకర్తలుపాల్గొనడం జరిగింది..



# అనంత నగరపాలక సంస్థ వైపు చూడని జిల్లా కలెక్టర్..

▪ ప్రత్యేక అధికారి పాలనలో పరిష్కారం కాని ప్రజా సమస్యలు ▪ ప్రశ్నించే గొంతుకలపై అక్రమ కేసులు ▪ మాజీ మేయర్ మహమ్మద్ వసీం ధ్వజం

**అనంతపురం మే 13 మనంన్యూస్ ప్రతినిధి :** నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అనంతపురం నగరపాలక సంస్థ మాజీ మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. బుధవారం తన కార్యాలయంలో మాజీ కార్పొరేటర్లు సైఫుల్లా బేగ్, ఇషాక్, వైసీపీ నాయకులు చింతకుంట మధు, కిషోర్ లతో కలసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ అనంతపురం నగర పాలక సంస్థలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్న నేపథ్యంలో నగర ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు.నగరంలోని తాగునీటి సమస్యతోపాటు పారిశుద్ధ్య సమస్య అధికంగా ఉందన్నారు.నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారిగా



జిల్లా కలెక్టర్ ఉన్నప్పటికీ కనీసం ఒక్కసారి కూడా మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి నగర సమస్యలపై సమీక్ష నిర్వహించ లేదన్నారు. ప్రత్యేక అధికారులపాలనలో జవాబు దారీతనం లేకుండా పోయిందని, తద్వారా నగరంలో సమస్యలు పెరిగి పోయాయన్నారు. ప్రస్తుత వేసవిలో తాగునీటి సమస్యపై ఎలాంటి ప్రణాళికలు కనిపించడం లేదన్నారు. నగర శివారు ప్రాంతాల్లో ఇప్పటికీ పైప్‌లైన్లు వేయాల్సిన పరిస్థితి ఉందని పేర్కొన్నారు. 940 హెచ్‌పీ మోటార్‌కు రూ.1.90 కోట్ల వ్యయానికి ఆమోదం తెలిపామని చెబుతున్నప్పటికీ ప్రజలకు సరైన నీటి సరఫరా లేదన్నారు.పారిశుద్ధ్య వ్యవస్థ అధ్వాన్నంగా మారిందన్నారు.గత వైఎస్సార్‌సీపీ పాలనలో క్లాప్ ఆటోలు ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరిం చేవ న్నారు. నగరంలోని 50 డివిజన్లలో ఉదయం 11 గంటలకల్లా పరిశుభ్రంగా కనిపించేవన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్లాప్ ఆటోలను తొలగించి వాటి స్థానంలో ట్రాక్టర్లను ఏర్పాటు చేశారన్నారు. చిన్న చిన్న వీధుల్లోకి ట్రాక్టర్లు వెళ్లే అవకాశం లేకపోవడంతో చెత్త పూర్తిగానగరంబయటకు వెళ్లడం లేద న్నారు. పారిశుధ్యం లోపించిందన్నారు. ప్రజల సమస్యలపై వెంటనే స్పందించకపోతే వైసీపీ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని మాజీ మేయర్ హెచ్చరించారు.నగర ప్రజల తరఫున తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# బంగారు తల్లులూ..భవిష్యత్తు మీదే!

▪ ఐసీడీఎస్ జాయింట్ డైరెక్టర్ శివజ్యోతి ▪ బాలసదనం సందర్శించిన జేడీ ▪ అక్కడి చిన్నారులతో మాటామంతి

▪ వారిలోని ప్రతిభను గుర్తించి అభినందించిన శివజ్యోతి ▪ చిల్డ్రన్ హోం నిర్వాహకురాలు రఫీమున్నీసా,సిబ్బందికి ప్రత్యేక ప్రశంసలు

**అనంతపురం, మే 13 మనం న్యూస్ :** 'మేమూ మీ వయస్సులో ఉన్నప్పుడు ఎన్నో ఒడిదుడుకులు చూశాం. ఇప్పుడున్న సౌకర్యాలు, వసతులు, అవకాశాలు అప్పుడు లేవు. అయినా పట్టుదలతో చదివాం. ఇప్పుడు ఈ స్థాయిలో ఇలా మీ ముందుకు వచ్చాం. మీరు వచ్చిన నేపథ్యం ఏదైనా గానీ వాటిని మనస్సులో నుంచి పూర్తిగా తుడిచేయండి. ఇప్పటి నుంచే మీకంటూ ఒక లక్ష్యం ఏర్పరచుకోండి. వాటిని సాకారం చేసుకునే దిశగా ఆలోచించండి. అడుగులు వేయండి. కష్టపడి కాకుండా ఇష్టపడి చదవండి. కసితో చదవండి. మీరనుకున్న లక్ష్యం నెరవేర్చుకుంటారు. అప్పటికి మేమంతా రిటైర్డ్ అయి ఇళ్లల్లో ఉంటాం. భవిష్యత్ అంతా మీదే. మాలాగా మంచి హోదాల్లో మీరు కూడా స్థిరపడాలి. పది మందికి ఉపయోగపడాలి'అంటూఐసీడీఎస్ జాయింట్ డైరెక్టర్(జేడీ) శివజ్యోతి అన్నారు. అనంతపురం బుడ్డప్పనగర్ లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాల సదనంను పీడీ శశికళతో కలసి బుధవారం



ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో రెండ్రోజుల పర్యటన నిమిత్తం వచ్చిన జేడీ.. బాలసదనాన్ని సందర్శించారు. అక్కడ ఆశ్రయం పొందుతున్న అనాథ పిల్లలు తమ చిట్టి చేతులతో రూపొందించిన కలర్ పేపర్ల బొకేను అందించి స్వాగతం పలికారు. వాటిని ఎలా తయారు చేశారు, ఎవరు చేశారంటూ చిన్నారులను అడిగి తెలుసుకున్నారు. మీరొస్తున్నారని.. మేమే చేశాం మేడం అంటూ చిన్నారుల సమాధానంతో ఆమె ఆశ్చర్యపోయారు. ఇంత అందంగా తయారు చేయడం చూస్తుంటే మీలో చాలా ప్రతిభ దాగుందని, ఇంత చక్కటి ఆలోచన ఎలా వచ్చిందని అడిగి తెలుసుకున్నారు. మా సూపరింటెండెంట్ రఫీమున్నీసా ఆధ్వర్యంలో సిబ్బంది నేర్పించారంటూ చిన్నారులు బదులివ్వడంతో ఆమె వారినికూడా అభినందించారు. మార్కెట్లో తయారు చేసే పుష్పగుచ్ఛాలకు ఏమాత్రం తీసిపోకుండా వాటికంటే అందంగా తయారు చేయడం తనకు బాగా నచ్చిందని, వీటిని నేను తీసుకెళ్లనా అంటూ అడిగి మరీ వెంట తీసుకెళ్లారు. చిన్నారుల క్రమశిక్షణ చూస్తుంటే ముచ్చటేస్తోందని, చదువులో కూడా ఇటువంటి చొరవ చూపి భవిష్యత్లో మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. తరువాత కార్యాలయం గది, ఇతర గదులతో పాటు డార్మెటరీ, వంట గది.. ఇలా అన్ని గదులను ఆమె పరిశీలించారు. ఇక్కడి వాతావరణం తనను బాగా ఆకర్షించిందని, మనస్సుకు హాయిగా ఉందని పేర్కొన్నారు.అక్కడినుంచిశిశుగృహను సందర్శించారు. కార్యక్రమంలో గుంటూరు నుంచి వచ్చిన సీడీపీఓ సునీత, డీసీపీఓ మంజునాథ్, బాలసదనం సూపరింటెండెంట్‌ఖాజీ రఫీమున్నీసా, అకౌంటెంట్ ఫాతిమా, సిబ్బంది అమీన, మాధవి పాల్గొన్నారు.

# మహిళల ఉపాధి సాధనలో అంబికా ఫౌండేషన్...జాబ్ మేళా విజయవంతం







**అనంతపురం మే 13 మనం న్యూస్ ప్రతినిధి :** అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ అంతర్జాతీయ సంస్థ ఫోక్సకన్ సహకారంతో అనంతపురంలో బుధవారం నిర్వహించిన మహిళల ప్రత్యేక జాబ్ మేళా విజయవంతం అయ్యింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ కుమారుడు, అంబికా ఫౌండేషన్ ఛైర్మన్ డా. అంబికా వీక్షిత్ హాజరై మహిళలకు ఉపాధి అవకాశాలుకల్పించే కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.ఈ జాబ్ మేళాలో మొత్తం 205 మంది మహిళా అభ్యర్థులు నమోదు చేసుకోగా, అందులో 53 మంది ఆన్‌లైన్ ప్లేస్‌మెంట్ ద్వారా, 49 మంది ఆఫ్‌లైన్ ఇంటర్వ్యూల ద్వారా ఉద్యోగాలకు ఎంపికయ్యారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన మహిళలు పాల్గొని ఉద్యోగఅవకాశాలపైఆసక్తికనబరిచారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించే దిశగా ఈ కార్యక్రమం ఒక మంచి వేదికగా నిలిచింది. కార్యక్రమంలో టి.డి.పి జిల్లా మాజీ అధ్యక్షులు సరిపూటి సూర్యనారాయణ, కమ్మ సంఘం అధ్యక్షులు ఎం. నాగన్న, కేశన్న, హాస్పిటల్ కమిటీ సభ్యులు నర్సింహులు, డి.ఆర్.యు.సి.సి సభ్యులు శివప్రసాద్, సిద్దేశ్వర్, కిరణ్ లతో పాటు పలువురు కంపెనీప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ అంబికా ఫౌండేషన్ వారు ధన్యవాదాలు తెలియజేసారు.

# రావులచెరువులో లేగ దూడల ప్రదర్శన...



**ధర్మవరం అర్బన్ మే 13 మనంన్యూస్ :** మండల పరిధిలోని రావులచెరువు గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో లేగ దూడల (పెయ్యా దూడలు) ప్రదర్శన నిర్వహించినట్లు జిల్లా పశుగణాభివృద్ధి అధికారి వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుమారు 37 లేగ దూడలను పాడి రైతులు శిబిరానికి తీసుకువచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా దూడలకు నట్టల నివారణ మందులు తాగించడంతో పాటు, ప్రతి దూడకు ఖనిజ లవణ మిశ్రమ బ్లాకులు మరియు కాల్షియం టానిక్‌లను ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి రైతుకు ప్రోత్సాహక బహుమతులు అందజేసినట్లు పేర్కొన్నారు. పోటీలో మొదటి విజేతగా రమణరెడ్డి ఆవు దూడ, రెండవ విజేతగా వెంకట రాముడు ఆవు దూడ, మూడవ విజేతగా వీరనారప్ప లేగ దూడ ఎంపికై ప్రోత్సాహక బహుమతులు అందుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి పద్మాలత, చింతలపల్లి పశువైద్యాధికారి డాక్టర్ శేఖర్, డాక్టర్ శ్రీకాంత్, గ్రామ నాయకులు చెన్నారెడ్డి, మాధవరెడ్డి, గ్రామ పాడి రైతులు పశువైద్య సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పదో తరగతి ప్రతిభావంతులకు ఆర్థిక సహాయం... దరఖాస్తు చేసుకోండి

స్పందన ఆసుపత్రి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చేయూత



**ధర్మవరం అర్బన్ మే 13 మనంన్యూస్ :** ధర్మవరం మరియు పరిసర ప్రాంతాల్లో పదో తరగతి పరీక్షల్లో ప్రతిభకనబరిచి అధిక మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు స్పందన ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియా తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉద్యోగాలు చేయని పేద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు చెందిన విద్యార్థుల విద్యాభ్యాసానికి తమ వంతు సహాయం అందించేందుకు స్పందన ఆసుపత్రి ముందుకు వచ్చిందన్నారు. ప్రతిభ కలిగిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఉన్నత చదువులకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు.అర్హత కలిగిన విద్యార్థులు తమ మార్కుల మెమోలు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, చిరునామా, ఫోన్ నెంబర్ తదితర ఆధార పత్రాలను ఈ నెల 20వ తేదీలోపు స్పందన ఆసుపత్రి రిసెప్షన్‌లో సమర్పించాలని సూచించారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువుల వైపు అడుగులు వేయాలని డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియా ఆకాంక్షించారు.

# ముస్తాబైన ఆర్డీటి ఆసుపత్రి

ఏర్పాట్లను పరిశీలించిన మంచూ ఫెర్రర్

**బత్తలపల్లి, మే 13 మనంన్యూస్ :** రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆర్డీటిఆసుపత్రిసందర్శనకువస్తుండగాఆసుపత్రి ఆవరణమంతా ముస్తాబయింది. గురువారం లోకేష్ రానుండడంతో ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మంచు ఫెర్రర్, మెడికల్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, రీజినల్ మేనేజర్ హనుమంతప్ప, ఆసుపత్రి మేనేజర్ పవన్ కుమార్, మెయింటెనెన్స్ మేనేజర్ హనుమంత్ రెడ్డి, సోషల్ వర్కర్ లక్ష్మానాయక్ తదితరులు కలసి సంస్థ వ్యవస్థాపకుడు పాధర్ విన్సెంట్ ఫెర్రర్ ఘాట్, అనంతరం చిన్న పిల్లల ఆస్పత్రి జనరల్ ఆస్పత్రిలో పరిశీలించనున్నారు.ఆ ఏర్పాట్లను దగ్గరనుండి మంచు ఫెర్రర్ పరిశీలించారు. ఆయన పర్యటంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. సంస్థ ఎఫ్సీఆర్ఏ రెన్యూవల్ ను ఆయన కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి అయ్యే విధంగా చేశారు. సంస్థ ప్రతినిధులు పిలుపుమేరకు నేడు వస్తున్నారు. గతవారంరోజుల నుంచి ఆయా ప్రాంతాలను స్థానిక డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, రీజినల్ డైరెక్టర్ హనుమంతప్పలు ఏర్పాట్లు చేస్తున్నారు.



## శ్రీ గణేష్ రైతు సేవా కేంద్రం ప్రారంభోత్సవంలో

### రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ




**అమరాపురం,మే 13,మనంన్యూస్:** మండలకేంద్రమైన అమరాపురంలో తమ్మడేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కె.సిద్దేశ్ కుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ గణేష్ రైతు సేవకేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్ లక్ష్మీ నారాయణ హాజరయ్యారు.ఈసందర్బంగా ప్రత్యేకపూజలో పాల్గొని మహామంగళ హారతి, తీర్థ ప్రసాదం స్వీకరించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టు సిద్దేశ్ కుమార్ ఒక రైతు బిడ్డగా రైతులకు అన్నివిధాలుగా మెరుగైన సేవలు అందించాలన్న ద్యేయంతో తన కుమారుడు గణేష్ కుమార్ తో రైతు సేవాకేంద్రంను ప్రారంభించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఏది ఏమైనను అమరాపురంలో నూతనంగా ప్రారంభమైన శ్రీ గణేష్ రైతు సేవా కేంద్రంను మన రైతులందరు ప్రతిఒక్కరు తమ వంతు బాధ్యతగా సహకరిం చాల్సిందిగా చైర్మన్ కోరారు.వారి వెంట అమరాపురం మాజీ ఎంపీపీ శ్రీమతి మీనాక్షి రామిరెడ్డ,హిందూపురం పార్లమెంట్ కుంచిటి వక్కలిగా అధ్యక్షుడు బిఎల్ఆర్ బ్రిక్స్యజమాని వీరక్యాతరాయ,పుల్లీ కుంట జయరామప్ప, మడకశి కుంచిటి వక్కలిగా సంఘంనాయకులునరసేగౌడ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన పార్టీ ఇంచార్జ్ ఆకుల ఉమేష్ పుట్టినరోజు వేడుకలు




**హిందూపురం మే 13 మనంన్యూస్ :** హిందూపురంనియోజకవర్గ జనసేన ఇంచార్జ్ ఆకులఉమేష్ పుట్టినరోజు సందర్భంగా హిందూపురం మండల జనసేనపార్టీఅధ్యక్షుడు చక్రవర్తి (చక్రి)ఆధ్వర్యంలోనాయకులతో కలిసి దుశ్శాలువ పూలమాలతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. జన సైనికుల సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు,అలాగే శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ఉమేష్ కు ఉండాలని కోరారు .జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాల సాధనలో ఆకుల ఉమేష్ మరింతచురుగ్గాముందుకుసాగాలనికోరారు, హిందూపురం మండల జనసేన పార్టీ నాయకులు,కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రెడ్ బుక్ రాజ్యాంగం నశించాలని వైసీపీ నాయకుల నిరసన

**హిందూపురం మే 13 మనంన్యూస్ :** కర్నూలు సిటీ వైఎస్ఆర్సిపి యువజన విరెడ్ బుక్ రాజ్యాంగం నశించాలి, భాగం అధ్యక్షుడు బాలుపై కూటమి ప్రభు త్వం కక్ష గట్టి రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ అతనిపై అక్రమ కేసులు బనాయిస్తూ, అతన్ని మనోవేదనకు గురిచేసిన సందర్భంగా ఆ వేధింపులు తాళలేక బాలు నిన్నటి రాత్రి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడనివైసీపీ ఆరోపించారు.ఈదారుణమైన దుశ్చర్యను నిరసిస్తూ బుధవారం హిందూపురం పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద నియోజకవర్గ ఇంచార్జ్ దీపిక వేణురెడ్డి సారథ్యంలో ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రెడ్ బుక్ రాజ్యాంగం నశించాలి, పోలీసుల వైఖరి నశించాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో యాక్టివిస్టుల పై రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో అక్రమ కేసులు బనాయించి వారికి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ మానసిక క్షోభకు గురిచేస్తున్నారని రాబోవు రోజుల్లో ప్రజలే దీనికి తగిన బుద్ధి చెబుతారని మీరు నేడు నాటిన విత్తనం రేపు చెట్టుగా మారి అది మీకే రివర్స్ తగులు తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## రాష్ట్ర అభివృద్ధి నాయకుడికి ఘన స్వాగతం పలుకుదాం రండి..!

### నారా లోకేష్ పర్యటనకు స్వాగతంగా బైక్ ర్యాలీ

**ధర్మవరం అర్బన్, మే 13 మనంన్యూస్:**



రాష్ట్రఅభివృద్ధి,యువత సంక్షేమం, ఆధునిక పాలన లక్ష్యంగా ముందుకు సాగుతున్న టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి, వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ సత్యసాయిజిల్లాకుతొలిసారిగావిచ్చేస్తున్న సందర్భంగా ధర్మవరంలో పార్టీ శ్రేణులు ఘన స్వాగత ఏర్పాట్లు చేపట్టాయి.పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు గురువారం జరగనున్న నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుని 25వ వార్డు, 26వ వార్డు కార్యకర్తలు సంయుక్తంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోనిప్రధానవీధులగుండా టీడీపీ జెండాలు, నినాదాలతో సాగిన ర్యాలీ ప్రజలను ఆకట్టుకుంది. యువత, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని పార్టీ పట్ల తమ అభిమానాన్ని చాటుకు న్నారు.ఈ సందర్భంగా 25వ, 26వ వార్డు ప్రోగ్రాం కోఆర్డినేటర్ భీమనేని ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి కోసం నారా లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు, సాంకేతిక విద్యాభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, డిజిటల్ పరిపాలన వంటి అంశాల్లో ఆయన ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు.అలాగే పార్టీ కార్యకర్తలకు ఎప్పటికప్పుడుఅండగా నిలుస్తూ, వారిసమ స్యలను తెలుసుకుని పరిష్కార మార్గాలు చూపు తున్న నాయకుడు నారా లోకేష్ అని కొని యా డారు. గ్రామస్థాయికార్యకర్తల నుంచి రాష్ట్ర స్థాయి నాయకుల వరకు ప్రతి ఒక్కరినీ ప్రోత్స హిస్తూ పార్టీ బలోపేతానికికృషిచేస్తున్నారనిపేర్కొన్నారు. రాష్ట్రంలో యువ నాయకత్వానికి కొత్త దిశానిర్దేశం చేస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తున్న నారా లోకేష్పర్యటనతోపార్టీశ్రేణుల్లోనూతన ఉత్సాహం నెలకొందనికార్యకర్తలుఅభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో 25వ వార్డు, 26వ వార్డు కార్యకర్తలు, యువనాయకులు,పార్టీఅభిమానులుపెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేద్దాం..

### నారాలోకేష్ ధర్మవరం పర్యటన విజయవంతం కావాలని కోరుతూ బైక్ ర్యాలీలు



**ధర్మవరం అర్బన్ మే 13 మనం న్యూస్ :** తెలుగుదేశంపార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ బత్తలపల్లి పర్యటన విజయవంతం కావాలని కోరుతూ, ధర్మవరం తెలుగుదేశం పార్టీ శ్రేణులు ధర్మవరం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతపురం జిల్లాలో గత 60 ఏళ్లుగా ఆర్డిటి సంస్థ పేద ప్రజలకు ఉచిత విద్య,వైద్యం, గృహ నిర్మాణంలో తదితర ప్రజాసేవలో విశేష కృషి చేసిన నేపథ్యంలో ఆర్డిటి సంస్థకు ఎఫ్.ఆర్.సి.ఏ పునరుద్ధరణ నిలుపుదల చేసిన సమయంలో,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజెపి నాయకులు మరియు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నారాలోకేష్ ప్రత్యేక చొరవతో కేంద్ర ప్రభుత్వానికి నచ్చజెప్పి,ఒప్పించి ఆర్డిటి సంస్థకు ఎఫ్.ఆర్.సి.ఏ పునరుద్ధరణలో కీలక పాత్ర వహించిన నారా లోకేష్ గారు రేపటి దినం బత్తలపల్లిలో గల ఆర్డిటి హాస్పిటల్ సందర్శన కోసం వస్తున్న శుభ సందర్భంగా నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేయుటకు ధర్మవరం నియోజకవర్గంలో గల తెలుగుదేశంపార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున బత్తలపల్లి సర్కిల్ వద్దకు తరలివచ్చి లోకేష్ గారి పర్యటనను విజయవంతం చేయాలని తెలుగుదేశంపార్టీ నాయకులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పట్టణంలో గల పలు వార్డులలో నారా లోకేష్ గారి పర్యటన విజయవంతం కావాలని కోరుతూ తెదేపా శ్రేణులు బైక్ ర్యాలీలు నిర్వహించారు.



## గుత్తిలో గంజాయి, మట్కా నిర్వహిస్తున్న ముగ్గురు అరెస్ట్

**గుత్తి, మే 13 మనంన్యూస్ :** గుత్తి పట్టణంలో గంజాయి విక్రయాలు మరియు మట్కా నిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తులను గుత్తి పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రజలను డబ్బుల ఆశ చూపిస్తూ మట్కా ఆడిస్తూ, గంజాయి అమ్ముతున్నారనే ఖచ్చితమైన సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించారు.పోలీసుల వివరాల ప్రకారం, అరెస్టు కాబడిన వారిలో మాతంగి రాము (44), మునగల కంబగిరి (39), నగదాని శివ (38) ఉన్నారు. వీరిని బుధవారం మధ్యాహ్నం గుత్తి–అనంతపురం రోడ్డులోని ఆంజనేయస్వామి గుడి



వెనుక ఉన్న ఖాళీ ప్రదేశంలో పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా నిందితుల వద్ద నుండి రూ.3 లక్షల మట్కా నగదు, 34 మట్కా చీటీలు, 3 బాల్ పెన్నులు, అలాగే 1,100 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకు న్నట్లు పోలీసులు తెలిపారు.అనంతపురం జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు,గుంతకల్లుడి.ఎస్.పి .శ్రీని వాస్ పర్యవేక్షణలో, గుత్తి సీఐ ఎం. రామారావు, ఎస్ఐ కె.సురేష్ వారి సిబ్బంది రెవెన్యూ అధికారులతో కలిసి ఈ దాడులు నిర్వహిం చారు.ఈ ఘటనపై గుత్తి పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్.104/2026 కింద (ఎన్డిపిఎస్ ) చట్టం మరియు ఏపీ గేమింగ్ (మట్కా) చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు. ఈ కేసులో మరో ముగ్గురు వ్యక్తులు అరెస్టు కావాల్సి ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

## పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల బాధ్యత

### యువనేత గుమ్మనూరు ఈశ్వర్



**గుత్తి, మే 13 మనంన్యూస్ :** గుత్తి పట్టణంలోని సత్రమిట్ట సమీపంలో నిజామా షాదీఖాన్ ఫంక్షన్ హాల్ వెనుక నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్వీ జూనియర్ కాలేజ్ ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు, గుత్తి పామిడి ఇంచార్జి గుమ్మనూరు ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా కళాశాల యాజమాన్యం యువనేత గుమ్మనూరు ఈశ్వర్కు ఘన స్వాగతం పలికింది. అనంతరం ఆయన ఎస్వీ జూనియర్ కాలేజ్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును మంచి మార్గంలో తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అని తెలిపారు.అలాగే గుత్తి మండలంలో అత్యల్ప ఫీజులతో విద్యను అందిస్తున్న ఎస్వీ జూనియర్ కాలేజ్ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యతోనే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని పేర్కొన్నారు.గుత్తి మండలంలో ఎస్వీ జూనియర్ కాలేజ్ ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ కళాశాలయాజమాన్యానికిశుభాకాంక్షలు తెలిపారు. ఈప్రారంభోత్సవకార్యక్రమానికి తనను ఆహ్వానించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పట్టణ కన్వీనర్ మ్ కే చౌదరి, సుంకం వేణు,చికెన్ శీన, జిలన్, కొనకొండ్ల సూరి, నారాయణ స్వామి, మరియు కళాశాల యాజమాన్యం, గుత్తి పట్టణం మరియు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ కమిటీ సభ్యులు, విద్యార్థులు, తల్లి దండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రేణుక ఎల్లమ్మ గుడికి రూ. 10వేలు విరాళం



**కదిరి రూరల్ మే 13 మనం న్యూస్:** కదిరి రూరల్ పరిధిలోని కుమ్మర వాండ్ల పల్లి పంచాయతీ నందు రేణుక ఎల్లమ్మ గుడికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ మణికంఠ నాయక్ ఆలయ కమిటీ సభ్యులకు రూ 10 వేల రూపాయలు బుధవారం అందజేశారు. ఈ నగదు ఆలయ అభివృద్ధికోసం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ నాయుడు తిరుపాల్ నాయక్ వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్‌ను ఐషర్ ఢీకొని వ్యక్తి మృతి



**కదిరి రూరల్ మే 13 మనం న్యూస్:** కదిరి పట్టణంలోని జీవిమాను సర్కిల్ నందు ప్రమాదవశాత్తు ఐచర్ వాహనాన్ని మోటార్ సైకిల్ ఢీ కొట్టిన ఘటనలో మహమ్మద్ భాష 24 మృతి చెందాడు. అదే వాహనంలో ప్రయాణిస్తున్న ఫయాజ్ భాషకు స్వల్ప గాయాలయ్యాయి. పట్టణ సీఐ నారాయణరెడ్డి తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం అర్ధరాత్రి సమయంలో మదనపల్లి వైపు నుండి జీమాన్ సర్కిల్ వద్ద టర్న్ తీసుకొని రాయచోటి వైపు వెళ్తున్న ఐచర్ వాహనాన్ని ఆర్టీసీ బస్టాండ్ వైపు నుండి మోటార్ సైకిల్ ను వేగంగా నడుపుకుంటూ వస్తున్న వెల్డింగ్ పని చేసి జీవనము చేయు షేక్ మహమ్మద్ బాషా,వయసు 24, తండ్రి హైదర్ వలి, నయాజ్ అను స్నేహితులు వేగమును కంట్రోల్ చేసుకోలేక ప్రమాదవశాత్తు ఐచర్ వాహనాన్ని వేగంగా ఢీ కొట్టినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మొహమ్మద్ బాషాను హాస్పిటల్ తరలించిలోగా మరణించడము జరిగిందన్నారు. మోటార్ సైకిల్ నందు వెనుక వైపు కూర్చొన్న నయాజ్ కు చిన్న చిన్న గాయాలు కావడం జరిగిందన్నారు. ఈ సంఘటనపై మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు .

## వడదెబ్బకు వ్యక్తి మృతి





**అమడగూరు,మే,13: మనం న్యూస్ :** అమడగూరు మండల పరిధిలోని పేరవాండ్లపల్లి గ్రామానికి చెందిన రోజువారి కూలీ శివ (44) వడదెబ్బకు గురై మృతి చెందిన ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. కుటుంబ పోషణ కోసం కష్టపడి పనిచేస్తూ జీవనం సాగిస్తున్న శివ ఆకస్మిక మృతితో గ్రామస్తులు దిగ్భ్రాంతికి గురయ్యారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం,శివ రోజువారి కూలి పనులు చేస్తూ జీవనం సాగించేవాడు. కూలి పని ముగిసిన అనంతరం గ్రామ సమీపాన ఉన్న తన చిన్న అంగడి వద్ద కూర్చున్న సమయంలో ఒక్కసారిగా అస్వస్థతకు గురై కుప్పకూలిపోయాడు. తీవ్ర ఎండల కారణంగా వడదెబ్బ తగిలి ఈ ఘటన జరిగినట్లు స్థానికులు భావిస్తున్నారు. కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స కోసం ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే మృతి చెందినట్లు తెలిసింది. మృతుడు శివకు భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబానికి ఆయనే ప్రధాన ఆధారంగా ఉండటంతో ఆయన మృతితో భార్య,పిల్లలు దిక్కుతోచని స్థితిలో మిగిలిపోయారు. కుటుంబ సభ్యుల రోదనలు గ్రామస్తులను కలచివేశాయి. శివ మృతి పట్ల గ్రామ ప్రజలు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ,బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నారు.

## రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపునకు ఉమ్మడిగా అందరం కృషి చేయాలి



**నంబులపూలకుంట మే 13 మనంన్యూస్ :** రాబోయే స్థానిక ఎన్నికల్లో టీడీపీ గెలుపునకు ఉమ్మడిగా అందరము కృషి చేయాలని స్థానిక టీడీపీ నాయకులు అన్నారు. బుధవారం స్థానిక శివాలయం వద్ద పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీడీ పీ నాయకులు శ్రీరాముల నాయుడు, దండే రవి మాట్లాడుతూ ప్రజలతో ఎలా మమేకంగా అవ్వాలి సమస్యలు ఎలా పరిష్కరించాలి స్థానిక సమస్యలు గుర్తించి పరిష్కారం కోసం మన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దృష్టికి తీసుకెళ్లడం. అలాగే రాబోయే స్థానిక ఎన్నికలు మనందరం పార్టీకి సైనికులాగా పనిచేసి ఉమ్మడిగా కృషి చేయాలని తెలపడం జరిగింది అలాగే ఈనెల 15 మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమానికి రామదండు లాగా వెళ్లి కార్యక్రమాన్ని విజయవంతంగా చేయాలని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

### - ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేస్తాం..



**గాండ్లపెంట, మే 13 మనం న్యూస్:** మొదటగా ఎమ్మెల్యే గారు సోమయాజుల పల్లి గ్రామానికి ఆరో ప్లాంట్ ఏర్పాటు చేస్తాను అని రీ సర్వే పూర్తయిన వెంటనే అర్హులైన రైతులందరికీ రాజముద్రలతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తామని కదిరి శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని సోమయాజులపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాకను పురస్కరించుకొని స్థానిక నాయకులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యేకి పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇక్కడ ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు సంబంధించిన అధికారులకు ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యంగా ఎండాకాలంలో తాగునీటి సమస్యను సమర్ధవంతంగా ఎదుర్కొంటున్నామన్నారు. ఎక్కడ నీటి సమస్య ఉన్న వాటిని ముందుగానే పరిష్కరిస్తున్నామని తెలియజేశారు. ముఖ్యంగా ప్రస్తుతం అన్నిచోట్ల రీ సర్వే జరుగుతోందన్నారు. రీ సర్వే పూర్తయిన వెంటనే అసైన్డ్ కమిటీ జరుగుతుందని తెలియజేశారు. అనంతరం అర్హులైన రైతులందరికీ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు అందిస్తామని తెలియజేశారు. ముఖ్యంగా మండలంలో ఉన్నటువంటి భూ సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని తెలియజేశారు. ఎవరూ కూడా వ్యక్తిగత దూషణలకు వెళ్లకుండా పార్టీని బజారుకు ఈడ్చే పనులు చేయవద్దని హితవు పలికారు. అంతేకాకుండా అధికారులు కూడా ప్రజలకు, కార్యకర్తలకు సమర్థవంతంగా పనులు చేసి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులను ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని ఎమ్మెల్యే తల్లిదండ్రులకు సూచించారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యాభివృద్ధి కోసం విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. విద్యార్థులకు యూనిఫామ్ తో పాటు, భోజనం, ఇతరత్రా పథకాలను ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. కావున విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఆదరించాల్సిందిగా సూచించారు. అంతేకాకుండా సోమయాజులపల్లి గ్రామంలో మహిళల కోసం వివో సెంటర్ ను ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. అదేవిధంగా హంద్రీనీవా ఎత్తిపోతల పథకానికి టెండర్లు పూర్తయ్యాయన్నారు. తద్వారా త్వరలో మండలానికి హంద్రీనీవా జలాలు తీసుకొస్తామని తెలియజేశారు. ఈ ప్రజా దర్బార్ లో మండల రైతు సమస్యలను పరిష్కరించాలని సిపిఐ మండల కార్యదర్శి శ్రీ రామనాయుడు ఎమ్మెల్యేకి విన్నవించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ రాష్ట్ర డైరెక్టర్ పర్వీన్ భాను, తెదేపా మండల కన్వీనర్ ప్రసాద్, ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ కొండయ్య,సింగిల్ విండో అధ్యక్షుడు రామాంజులరెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీపీ గంగరాజు, తహసిల్దార్ బాబురావు, ఎంపీడీవో రామకృష్ణ, ఏవో షాదాబ్, ప్రభుత్వ వైద్యాధికారి మారుతీ మహేశ్వర్, కూటమి నాయకులు కేశవరెడ్డి, సిద్దారెడ్డి, చంద్ర, చిన్నోడు, కృష్ణా నాయక్, దాసిరెడ్డి,ఆనంద్, అక్రం భాష, సికిందర్, డీలర్ బాబు, నరసింహులు, బాబా, తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే..

**గాండ్లపెంట, మే 13 మనం న్యూస్ :** మండలంలోని సోమయాజులపల్లి, మల్ల మీద పల్లి గ్రామాల్లో రెండు చోట్ల ప్రభుత్వం రూ .35 లక్షలు చొప్పున చేపట్టిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నూతన భవనాలను బుధవారం కదిరి శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా సోమయాజులపల్లి గ్రామంలో నూతనంగా చేపట్టిన ఆరోగ్య హెల్త్ క్లినిక్ సెంటర్ను ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. అనంతరం నూతన భవనంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక్కడ చేపట్టిన నూతన భవనాల గదులను ఎమ్మెల్యే పరిశీలించారు. అదేవిధంగా మల మీద పల్లి గ్రామంలో చేపట్టిన నూతన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ రాష్ట్ర డైరెక్టర్ పర్వీన్ భాను, తెదేపా మండల కన్వీనర్ ప్రసాద్, ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు రామాంజులరెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, మాజీ మండల కన్వీనర్ కొండయ్య, మాజీ ఎంపిటిసి శ్రీరాములు, సిద్దారెడ్డి, చిన్నోడు, చంద్ర, తహసిల్దార్ బాబురావు, ఎంపీడీవో రామకృష్ణ, ప్రభుత్వ వైద్యాధికారులు మారుతి మహేశ్వర్, బాబా ఫక్రుద్దీన్, ఏపీఎం సూర్యనారాయణ, పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# గుత్తిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు!

### వైసీపీ నాయకుల అక్రమాలకు అడ్డుగోడ వేసేది ఎవరు?



**గుత్తి, మే 13 : (మనం న్యూస్):** గుత్తి పట్టణంలో ప్రభుత్వ నిబంధనలను బహిరంగంగా ఉల్లంఘిస్తూ వైసీపీ నాయకులు కాల్వలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. పట్టణంలోని పాత సీఐ బంగ్లా పక్కన ఉన్న కాల్వపై ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం స్థానిక ప్రజల్లో ఆగ్రహాన్ని రగిలిస్తోంది. ప్రజల రాకపోకలకు, వర్షపు నీటి పారుదలకు కీలకమైన కాల్వను మూసివేస్తూ నిర్మాణాలు కొనసాగుతున్నా మున్సిపల్ అధికారులు మాత్రం మౌనంగా ఉండటం అనుమానాలకు తావిస్తోంది. సాధారణ ప్రజలు చిన్న షెడ్ వేసుకున్నా నోటీసులు జారీ చేసే అధికారులు, అధికార పార్టీ నాయకుల విషయంలో మాత్రం ఎందుకు నిష్క్రియగా వ్యవహరిస్తున్నారంటూ కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. నిబంధనల ప్రకారం ముందుగా మున్సిపాలిటీ అనుమతులు తీసుకోవాల్సి ఉండగా, ఇక్కడ మాత్రం ముందుగా అక్రమ నిర్మాణాలు చేపట్టి, తరువాత ఫిర్యాదులు వెల్లిన తర్వాత అనుమతుల కోసం దరఖాస్తులు పెట్టడం అధికార వ్యవస్థను ఎగతాళి చేయడమేనని ప్రజలు మండిపడుతున్నారు. కొందరు ప్రభావశీలుల అండదండలతోనే ఈ అక్రమాలు యథేచ్ఛగా సాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. వర్షాకాలం సమీపిస్తున్న వేళ కాల్వ మూసుకుపోతే కాలనీలో నీరు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తమవుతోంది. రేపు వరదలు వస్తే బాధ్యత ఎవరు తీసుకుంటారని ప్రజలు నిలదీస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు నిద్రలేచి స్పందించి కాల్వపై జరుగుతున్న అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ప్రజలే ఉద్యమ బాట పట్టాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.



## సీపీఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ మాతృమూర్తి సంస్మరణ సభకు హాజరైన మాజీ ఎంపీ తలారి రంగయ్య

**కళ్యాణదుర్గం టౌన్ మే 13 మనం న్యూస్:** కళ్యాణదుర్గం భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు కె. రామకృష్ణ మాతృమూర్తి స్వర్గీయ కె. గౌరమ్మ సంస్మరణ సభ కర్నూలు జిల్లా ఆలూరు మండలం మొలగవల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి అనంతపురం మాజీ పార్లమెంట్ సభ్యులు, కళ్యాణదుర్గం వైఎస్సార్సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్వర్గీయ గౌరమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సీపీఐ నేత కె. రామకృష్ణతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ, "గౌరమ్మ ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపారు. సమాజ సేవకు, పేదల పక్షాన పోరాడే నిబద్ధత కలిగిన కె. రామకృష్ణ వంటి నాయకుడిని సమాజానికి అందించిన మాతృమూర్తి ఆమె. రామకృష్ణ ఎదుగుదలలో ఆమె పాత్ర ఎంతో కీలకం. గౌరమ్మ మరణం వారి కుటుంబానికే కాకుండా ఈ ప్రాంతానికి తీరని లోటు" అని అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య, జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, కళ్యాణదుర్గం నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, సహాయ కార్యదర్శి నరసింహులు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రామకృష్ణ, అడ్వకేట్ వేణుగోపాల్, శెట్టూరు మండల కార్యదర్శి తిమ్మరాయుడు తదితరులు పాల్గొన్నారు. అలాగే బ్రహ్మసముద్రం, శెట్టూరు, కళ్యాణదుర్గం రూరల్ మండలాల కన్వీనర్లు పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, ఎంఎస్ హనుమంతరాయుడు, గోళ్ళ సూరి, బ్రహ్మసముద్రం మండల అబ్జర్వర్ గణేష్, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి రామాంజనేయులు యాదవ్, మున్సిపల్ భాగం అధ్యక్షుడు దొడగట్ట మురళి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, సీపీఐ శ్రేణులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై గౌరమ్మ కి అంజలి ఘటించారు.

## ఎపిఆర్‌జెసి ఫలితాల్లో గోరంట్ల విద్యార్థి మెరిసిన ప్రతిభ

-835 ర్యాంకు సాధించిన కసిరెడ్డి పురంధర్ రెడ్డి
-శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు మరో గర్వకారణం



**గోరంట్ల, మే 13మనం న్యూస్ :** నేడు విడుదలైన ఎ.పి.ఆర్.జె.సి ప్రవేశ పరీక్ష ఫలితాల్లో గోరంట్ల మండలం కసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి కసిరెడ్డి పురంధర్ రెడ్డి ప్రతిభ కనబరిచాడు. ఆయన 835వ ర్యాంకు సాధించి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చాడు. పురంధర్ రెడ్డి, కసిరెడ్డి నరసింహారెడ్డి కుమారుడు. విద్యార్థి మొదటి తరగతి నుంచి పదో తరగతి వరకు గోరంట్లలోని శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో విద్యాభ్యాసం చేశాడు. విద్యార్థి సాధించిన విజయంపై పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ కుమారుడి విజయానికి కృషి చేసిన శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని గ్రామస్థులు ఆకాంక్షించారు.

## నూతన రైస్మిల్లును ప్రారభించిన.ఎమ్మెల్యే అమిలినేని, ముత్తూనేని

**-రెండు నియోజవర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని ప్రజాశ్రేయస్సు కోసం ప్రజల మనిషి**

కళ్యాణదుర్గం మనం న్యూస్ బుధువారం 13బ్రహ్మసముద్రం మండలం కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు గుమ్మగట్టు మండలం దగ్గరలో నిర్మించిన రైస్ మిల్లు ను ప్రారంభించారు. బీటీపీ ప్ష?జెక్ట్ క్రింద పండించే రైతులను బ్రహ్మసముద్రం రైతులను దృష్టిలో ఉంచుకొని వారికీ ఎలాంటి ఇబ్బంది కాకుండా వారూపండించిన వరిపంటాను రైస్ మిల్లులో ఆడించి రైస్ ను ప్రజలకు అందజేసి అటురైతు ఇటు ప్రజలు కూడా సంతోష పరిశెల దీనిని తాను నిర్మించినట్లు శ్రీరాములు వెల్లడించారు ప్రజలకు అన్నివిషయాలలోనూ అన్నిరకాల నాసహాయ సహకారాలు ఉంటాయని ఎసహాయం కోరినాదగ్గరికి వచ్చిన నాపరధిలో చేసిపెడతనని నాపరాధిలో లేనివాటిని కూడా కచ్చితంగా జరిగేవిదంగా పోరాడుతానని వారివెంట ఉండి పనిచేయిస్తానని ఎవరైనా సరే సంకోచించకుండా వచ్చివారివారి సమస్యలు పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేసారు అమిలినేని సురేంద్రబాబు. వీ. ా. ూ. లాంటివారు ఇంతవరకు మననియోజకవర్గానికి రాలేదు మరివత్సరన్న గ్యారెంటీ లేదు అందుకే మరియు తననే. వీ. ా. ూ. తననే గెలిపించుకొని మననియోజకవర్గని అభిరుద్ది బాటలోనిలుపుకొందామని ఈసందర్భంగా గుర్తు చేసారు.





## ప్రతి ఒక్కరికి స్వచ్ఛమైన నీరు అందించడమే లక్ష్యం : ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు

**కళ్యాణదుర్గం టౌన్ మే 13 మనం న్యూస్:** అంగరంగ వైభవంగా నటసార్వభౌముడు, టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు . ఎస్సార్సీ ట్రస్ట్ నిధులతో వేముల గంగన్న చౌదరి జ్ఞాపకార్థం నిర్మించిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే . ఎమ్మెల్యేకి పూలవర్షంతో ఘన స్వాగతం పలికిన టీడీపీ నాయకులు, గ్రామస్థులు టీసీ మారెప్ప, పకీరప్ప, శారదాంబ, లక్ష్మీదేవమ్మ, హనుమంతరాయ చౌదరిల పేర్లతో ప్రజలకు మంచి చేసే పనులకు నామకరణం చేస్తాం. ఆంధ్రుల ఆరాధ్యదైవం, తెలుగువాడి పేరును ఢిల్లీలో వినిపించేలా చేసిన నాయకుడు, నటసార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థపక అధ్యక్షుడు, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అంటూ పేద ప్రజలకు కూడు గూడు గుడ్డ అందించాలని రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి పేదల కడుపులు నింపిన మహానుభావుడు నందమూరి తారక రామారావు ని అలాంటి గొప్ప నాయకుడి విగ్రహావిష్కరణ చేయడం చాలా అదృష్టమని, గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన నాయకుడు వేముల గంగన్న చౌదరి ని ఆయన జ్ఞాపకార్థం ఎస్సార్సీ ట్రస్ట్ నిధులతో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి నేడు ప్రారంభించడం మరో అదృష్టంగా బావిస్తున్నానని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు..నేడు కంబదూరు మండలం గుద్దిళ్ల గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ, ఎస్సార్సీ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేముల గంగన్న చౌదరి






జ్ఞాపకార్థం నిర్మించిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించేందుకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు విచ్చేయగా గ్రామ టీడీపీ నాయకులు, గ్రామస్థులు పూలవర్షంతో ఘన స్వాగతం పలికారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ గ్రామంలో పార్టీ కోసం కష్టపడిన నాయకుడు వేముల గంగన్న చౌదరి ని గుర్తుంచుకునేందుకు గాను వాటర్ ప్లాంట్ కు ఆయన జ్ఞాపకార్థం పేరు పెట్టామని ఇది ఎక్కడా ఆగకుండా గ్రామస్థులు ఐక్యమత్యంగా కాపాడుకోవాలని, అలాగే గ్రామ టీడీపీ నాయకుల కోరిక మేరకు ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేసి ప్రారంభించామన్నారు..ఈ ప్రాంతంలో అభివృద్ధికి కారకులుగా నిలిచిన టీసీ మారెప్ప, పక్కీరప్ప, శారదాంబ, లక్ష్మీదేవమ్మ, హనుమంతరాయ చౌదరి గార్లను గుర్తుంచెకునేలా ప్రజలకు ఉపయోగపడే వాటికి అందరి నాయకులతో చర్చించి నామకరణం చేస్తామని తెలిపారు..రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హార్టికల్చర్ నిధులలో బీటీపీ పనులను చేర్చడం 2028 నాటికి పూర్తి చేస్తామని చెప్పడం చాలా గొప్ప విషయమన్నారు..గుద్దిళ్ల గ్రామంలో ఎస్సీ కాలనీలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తామని, యాదవుల ఆరాధ్య దైవం యల్లమ్మ ఆలయం పూర్తి చేస్తామని, మరిమాకులపల్లి ఓవర్ హెడ్ ట్యాంకుకు నీటిని నింపి ఇబ్బంది లేకుండా చేస్తామన్నారు..శ్రీ రామిరెడ్డి ప్రాజెక్ట్ వద్ద మోటార్లు పాతబడి సరిగా పనిచేయడం లేదని వాటికి నిధులు తెచ్చి ఇబ్బంది లేకుండా చూస్తామని తెలిపారు.

## గాయపడిన కార్యకర్తకు ఆత్మీయ పలకరింపు

**కుందుర్పి మే13 మనంన్యూస్:** ప్రమాదంలో గాయపడిన టిడిపి సినీయర్ కార్యకర్తను ఇంటికీ టిడిపి యువ నాయకుడు సందర్శించి ఆత్మీయ పలకరించారు. బుధవారం కుందుర్పిలో టీడీపీ యువనాయకులు దేవినేని ధర్మతేజ ఒక వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గత కొన్నిరోజుల క్రితం కరుడుగట్టిన టీడీపీ కార్యకర్త, చాపిరి, నారాయణస్వామి ప్రమాదం జరిగింది. ఈ ప్రమాద ఘటనలోను



నారాయణ స్వామికి వెన్నుపూస ఆపరేషన్ చేపించుకొన్నారు. అతని ఆరోగ్యం గురించి ఆరా తీసారు,అయన ఆరోగ్యం బాగా చూసుకోవాలని సూచించారు. అలాగే ఏమి అవసరం వచ్చిన నన్ను కలవండి అని ధర్మతేజ నారాయణ స్వామి కుటుంబ సభ్యులకు కు భరోసా ఇచ్చి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో ధర్మ తేజ,వెంట టిడిపి నాయకులు,డీలరులు , శ్రీ రాములు, నాగేంద్ర, నరేష్, మాజి,యంపిటిసి, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

- **శ్రీ సత్యసాయి జిల్లా లో యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి**
- **హిందూపురం పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల , ఉర్దూ కళాశాల ఏర్పాటు చేయాలి**
- **యువగళం పాదయాత్రలో విద్యార్థులకు నిరుద్యోగులకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయండి**
- **ఏఐఎస్ఎఫ్,పిడిఎస్యు ,ఏఐఎస్ఎ . విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్**




**హిందూపురం (మనం న్యూస్) మే 13:** ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు బాబావాలి ఏఐఎస్ఎ జిల్లా అధ్యక్షులు శివ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యారంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు రాష్ట్రంలో విద్యా వ్యవస్థ రోజు రోజుకు అనేక సమస్యలతో క్షీణిస్తుండగా ప్రభుత్వం మాత్రం సరైన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతోంది. పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలో ఇప్పటికీ ప్రభుత్వ యూనివర్సిటీ లేకపోవడం అత్యంత బాధాకరం. జిల్లాకు చెందిన వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్య కోసం ఇతర జిల్లాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో విద్యార్థులపై అదనపు ఆర్థిక భారం పడుతోంది. కాబట్టి వెంటనే శ్రీ సత్యసాయి జిల్లాలో ప్రభుత్వ యూనివర్సిటీని ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్య అందించే చర్యలు చేపట్టాలి. అదేవిధంగా హిందూపురం పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు ఉర్దూ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. హిందూపురం ప్రాంతంలో వేలాది మంది విద్యార్థులు చదువుకుంటున్నప్పటికీ సరిపడా ప్రభుత్వ విద్యాసంస్థలు లేక ప్రైవేట్ కళాశాలలపై ఆధారపడాల్సి వస్తోంది. అధిక ఫీజుల కారణంగా పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు. ఉర్దూ మైనారిటీ విద్యార్థుల కోసం ప్రత్యేక ఉర్దూ కళాశాల ఏర్పాటు చేయడం అత్యవసరం. ఎన్నికల సమయంలో యువగళం పాదయాత్రలో విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు అనేక హామీలు ఇచ్చిన ప్రభుత్వం వాటిని వెంటనే అమలు చేయాలి. ఉద్యోగాల కల్పన, నిరుద్యోగ భృతి, విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేయడం సరైంది కాదు. యువత భవిష్యత్తుతో ఆటలాడకుండా ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలి. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 10,600 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. ఈ బకాయిలు విడుదల కాకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు కళాశాల ఫీజులు చెల్లించలేక చదువులు మధ్యలోనే ఆపే పరిస్థితి ఏర్పడుతోంది. పేద విద్యార్థుల విద్యను కొనసాగించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగ యువత సమస్యలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని. విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈనెల 15న పుట్టపర్తి జిల్లా కేంద్రానికి విచ్చేయుచున్న ముఖ్యమంత్రిని విద్యార్థి సంఘాల నాయకులు అడ్డుకుంటామని తెలిపారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# సంస్థల ఎన్నికల్లో బలిజలకు అధిక సీట్లు కేటాయించాలి

- రాయలసీమ బలిజలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- బలిజ భవనాల నిర్మాణానికి ప్రభుత్వ నిధులు మంజూరు చేయాలి
- బలిజలను బీసీల్లో చేర్చాలని శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు ఇటికింటి మహేష్‌మరోసారి డిమాండ్



**పుట్టపర్తి మే 13 మనం న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బలిజలకు తగిన ప్రాధాన్యం కల్పించాలని కాపునాడు శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు ఇటికింటి మహేష్ కూటమి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బలిజ సమాజానికి రాజకీయంగా సరైన గుర్తింపు, అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. శ్రీకృష్ణదేవరాయల జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆయన కోరారు. అలాగే రాయలసీమ ప్రాంత బలిజల అభివృద్ధి కోసం ప్రత్యేక "బలిజ కార్పొరేషన్" ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో జరిగిన గత అసెంబ్లీ ఎన్నికల్లో బలిజలకు ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ స్థానాల్లో అవకాశాలు కల్పించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక సంఖ్యలో సీట్లు బలిజలకు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతపురం మరియు శ్రీ సత్యసాయి జిల్లాల్లో బలిజ భవన్ నిర్మాణానికి రెండు ఎకరాల స్థలం కేటాయించి, భవన నిర్మాణానికి రూ.2 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాయలసీమ ప్రాంతంలో బలిజల్లో అధిక సంఖ్యలో నిరుపేదలు ఉన్నారని, వారిని బీసీల్లో చేర్చాలని చాలా కాలంగా ప్రభుత్వాన్ని కోరుతున్నప్పటికీ అధికారులు, నాయకులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంలో బలిజలు కీలక పాత్ర పోషించారని, వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.

## తాడిపత్రిలో 11మంది పేకాట రాయుళ్ళు అరెస్టు

రూ. 44,820 నగదు, 07 సెల్ ఫోన్లు, 06 బైక్‌లు స్వాధీనం

**అనంతపురం. మే 13.మనంన్యూస్ ప్రతినిధి :** తాడిపత్రి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సజ్జలదిన్నె గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారంతో తాడిపత్రి రూరల్ యు.పి.ఎస్ సి.ఐ శివగంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో 11 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు.వారి నుండి రూ. 44,820 నగదు,07సెల్ ఫోన్లు,06బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు.అరెస్టు అయినవారిని తాడిపత్రిచుట్టుపక్కలమండలాలకు చెందిన వారుగా పోలీసులు గుర్తించారు.అరెస్టు అయిన వారిలో తాడిపత్రి సంజీవనగర్ కు చెందిన పందిర్లపల్లి క్రిష్ణా రెడ్డి (35),సింగనామల మండలం కొరివిపల్లికి చెందిన చంద్రా రామచంద్రా రెడ్డి (44),తాడిపత్రి మండలం బ్రాహ్మణపల్లికి చెందిన ముసలిరెడ్డిగారిచిన్నదస్తగిరి(50),తాడిపత్రి కాసలువగడ్డవీధికి చెందిన తమ్మినేనిఉమాపతి నాయుడు (49),బ్రాహ్మణ పల్లికి చెందిన మిట్టమీద మహబూబ్ బాష(34),తాడిపత్రిశాస్త్రినగర్‌కు చెందిన సామల గోపాల్ రెడ్డి (55),పుట్లూరు మండలం గాండ్లపాడుకు చెందిన మొలక తాళ్ల శ్రీనివాస రెడ్డి (45),తాడిపత్రి సంజీవనగర్ కు చెందిన అల్లే సుదర్శన్ రెడ్డి (43),జూటూర్ అమరనాథ రెడ్డి (40),హైదరాబాద్ కు చెందిన చల్లా మనోజ్ రెడ్డి (40), కొలిమిగుండ్ల మండలం గోరుమాను పల్లికి చెందిన గుమ్మేపల్లి గౌస్ లు ఉన్నారు.




# నేలతల్లికి నిప్పు...మానవాళి మనుగడకే ముప్పు

వ్యవసాయ వ్యర్థాల దహనం.. అవని అస్తిత్వానికే పెను ప్రమాదం



**గార్లదిన్నె మే 13 మనంన్యూస్ :** వ్యవసాయం అంటే కేవలం పంట పండించడం మాత్రమే కాదు... నేల సారాన్ని కాపాడుకోవడం కూడా. ఆధునిక వ్యవసాయంలో వేగం పెరిగిన కొద్దీ, నేలతల్లి గుండెల్లో మంటలు రాజుకుంటున్నాయి. పంట కోతల అనంతరం మిగిలే గడ్డి, మోడులను తగులబెట్టడం రైతుకు తక్షణ పరిష్కారంలా అనిపించవచ్చు. కానీ దీర్ఘకాలంలో ఇది భూమిని నిస్సారంగా మార్చే ఒక ప్రమాదకర ధోరణి.

గడ్డి మంటల్లో కాలిపోతున్నది కేవలం వ్యర్థం కాదు; అది భూసారం, సూక్ష్మజీవుల జీవం, రైతు ఆర్థిక భవిష్యత్తు మరియు పర్యావరణ సమతుల్యత. నేలతల్లికి నిప్పు పెట్టడం అంటే మన మనుగడనే బూడిద చేసుకోవడం.

బూడిదవుతున్న భూసారం...దేశవ్యాప్తంగా ఏటా సుమారు 50 కోట్ల టన్నుల పంట అవశేషాలు వెలువడుతుంటే, అందులో అధిక భాగం మంటల్లోనేకలిసిపోతోంది.తెలుగురాష్ట్రాల్లోవరి, మొక్కజొన్న,పత్తి,చెరకు అవశేషాలను కాల్చడం వల్ల వేల కోట్లవిలువైనసేంద్రియ సంపద వృథా అవుతోంది.

నష్టం అంచనా : ఒక ఎకరం వరి గడ్డిని కాల్చడం వల్ల సుమారు 25 కిలోల నత్రజని, 5 కిలోల భాస్వరం, 60 కిలోల పొటాషియంతో పాటు కీలకమైన సూక్ష్మపోషకాలు గాల్లో కలిసిపోతాయి.

ఆర్థిక భారం : ఈ పోషకాలను మళ్లీ రసాయన ఎరువుల రూపంలో కొనుగోలు చేయడానికి రైతుకు అదనపు ఖర్చు తప్పదు. అంటే చేతిలో ఉన్న బంగారాన్ని కాల్చేసి, తిరిగి అప్పు చేసి కొనుక్కోవడం లాంటిదే ఈ పరిస్థితి.

నేల నిర్జీవం దిగుబడిపై ప్రభావం..మంటలు పెట్టినప్పుడు భూమి ఉపరితల ఉష్ణోగ్రత 400లీజ దాటుతుంది.దీనివల్ల నేలకు జీవం పోసే వానపాములు, హితకారి బ్యాక్టీరియా, శిలీంద్రాలు నాశనమవుతాయి.సూక్ష్మజీవులు లేని నేల 'జీవం లేని శవం' వంటిది. అటువంటి నేలపై ఎంత ఎరువు వేసినా మొక్కలకు పూర్తి స్థాయిలో అందదు, ఫలితంగా దిగుబడి క్రమంగా పడిపోతుంది.

విషతుల్యమవుతున్న గాలి...పంట దహనం వల్ల కార్బన్ మోనాక్సైడ్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్ వంటి విషవాయువులు విడుదలవుతాయి.ఇది గాలి నాణ్యతను దెబ్బతీసి ఆస్తమా, ఊపిరితిత్తుల వ్యాధులు మరియు గుండె సంబంధిత సమస్యలకు దారితీస్తుంది.మన పొలంలో పెట్టిన మంట వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రజల ఆరోగ్యాన్ని కూడా పణంగా పెడుతోంది.రైతు ఎందుకు కాల్చుతున్నాడు?రైతును నిందించే ముందు అతని ఇబ్బందులను అర్థం చేసుకోవాలి: యంత్రాలతో కోతలు కోసినప్పుడు గడ్డిని తొలగించడానికి కూలీల కొరత.రెండో పంట వేయడానికి సమయం తక్కువగా ఉండటం.

గడ్డిని తొలగించే యంత్రాల అద్దె భారంగా మారడం.ఈ అనివార్య పరిస్థితుల్లో 'అగ్గిపెట్టె' అతనికి సులభమైన, చౌకైన మార్గంలా కనిపిస్తోంది.

పరిష్కార మార్గాలు: కాల్చడం వద్దు.. కలిపి దున్నడం ముద్దు!యంత్రీకరణ : సూపర్ సీడర్, రోటావేటర్, హ్యాపీ సీడర్ వంటి యంత్రాల ద్వారా గడ్డిని నేలలోనే కలిపి దున్నవచ్చు. ప్రభుత్వాలు గ్రామ స్థాయిలో 'కస్టమ్ హైరింగ్ సెంటర్లను' బలోపేతం చేసి, రైతులకు తక్కువ అద్దెకు ఈ యంత్రాలను అందించాలి. బయో డీకంపోజర్లు : 'పూసా డీకంపోజర్' వంటి బయో ఎంజైమ్‌లను పిచికారీ చేస్తే 15-20 రోజుల్లోనే గడ్డి కుళ్లిపోయి సేంద్రియ ఎరువుగా మారుతుంది. ఇది భూసారాన్ని పెంచుతుంది. ఆదాయ వనరుగా గడ్డి: గడ్డిని బేలర్ల ద్వారా కట్టలుగా కట్టి బయోమాస్ విద్యుత్ కేంద్రాలు,పేపర్ మిల్లులు, పశుగ్రాస పరిశ్రమలకు విక్రయించే వ్యవస్థను అభివృద్ధి చేయాలి. దీనివల్ల రైతుకు అదనపు ఆదాయం లభిస్తుంది.ప్రభుత్వ ప్రోత్సాహకాలు: పంట అవశేషాలను కాల్చకుండా భూమిలో కలిపే రైతులకు ఎకరాకు కొంత నగదు ప్రోత్సాహకం లేదా 'కార్బన్ క్రెడిట్స్' అందించడం ద్వారా వారిని ప్రోత్సహించవచ్చు.జరిమానాలు, కేసులు సమస్యకు శాశ్వత పరిష్కారం కావు. రైతుకు అవగాహన కల్పించడమే కీలకం. భూమి మనకు ఆస్తి మాత్రమే కాదు, అది రాబోయే తరాలకు మనం ఇవ్వాల్సిన జీవనాధారం. ఈరోజు మనం కాల్చేది గడ్డిని కాదు...రేపటి తరాల భవిష్యత్తును! పంట అవశేషాలను కాల్చొద్దు భూమి ప్రాణాన్ని బూడిద చేయొద్దు!



**జి.అజయ్‌కుమార్**
**వ్యవసాయ నిపుణులు**

## శ్రీ చైతన్య విద్యాసంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తున్న సిసిని సస్పెండ్ చేయాలి

డిఈఓ కార్యాలయం ఎదుట ఏఐఎస్ఎఫ్ ధర్నా

**అనంతపురం మే 13 మనంన్యూస్ ప్రతినిధి:** శ్రీ చైతన్య విద్యాసంస్థలకు వత్తాసుగా పనిచేస్తున్న డిప్యూటీ డిఈఓ సిసి మంజీరాను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం స్థానిక జిల్లా విద్యా శాఖ కార్యాలయం ఎదుట ఏ.ఐ.ఎస్.ఎఫ్ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ధర్నాకు ఏ.ఐఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్యూటి డి.ఈ.ఓ.క్యాంపు క్లర్క్ మంజీరా డీఈఓ ఆదేశాలను పాటించకుండా చైతన్య విద్యాసంస్థలకు సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందజేస్తున్నారని ఆరోపించారు.డీఈఓ ఆదేశాలను తుంగలో తొక్కుతూ చైతన్య విద్యాసంస్థలకు అనుకూలంగా పనిచేస్తున్న డిప్యూటీ డిఈఓ సిసి మంజీరాను వెంటనే విధుల నుండి తొలగించాలన్నారు. అంతేకాక విచారణ కమిటీని ఏర్పాటు చేసి సమగ్ర విచారణ జరిపించాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆమెకు ఒక బాధ్యత అప్పజెప్పితే ఆబాధ్యతనునెరవేర్చ కుండా ఎవరిపైన పిర్యాదు వచ్చిందో వారికే కాల్ చేసి ఇన్ఫర్మేషన్ ఇవ్వడం దేనికి సంకేతమని ప్రశ్నించారు.కనుక తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి డిప్యూటీ డిఈఓ సిసిపైవిచారణ జరిపించాలన్నారు. శ్రీ చైతన్యతో పాటు పలు కార్పొరేట్ విద్యాసంస్థలకు వత్తాసుగా పనిచేస్తున్న డిప్యూటీ డిఈఓ సిసి మంజీరా ను తక్షణమే సస్పెండ్ చేయకుంటే పెద్దఎత్తునఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని కుల్లాయిస్వామి హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చందు, నగర అధ్యక్షులుమంజునాథ్,కోశాధికారినాని, నాయకులుబాబ్జాన్,తేజ,రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



# మహిళా భద్రతయే లక్ష్యం

- జిల్లా ఎస్పీ జగదీష్ - శక్తి' యాప్‌పై జిల్లా వ్యాప్తంగా పోలీసుల అవగాహన కార్యక్రమాలు



**అనంతపురం మే 13 మనం న్యూస్ ప్రతినిధి :** మహిళల భద్రతయే తమ లక్ష్యమని జిల్లా ఎస్పీ జగదీష్ పేర్కొన్నారు. శక్తి యాప్ పై జిల్లా వ్యాప్తంగా పోలీసులు అవగాహన కల్పిస్తున్నాం న్నారు.. స్త్రీల రక్షణ విషయంలో రాజీ పడకండని, జిల్లాలో ఉన్న శక్తి టీమ్స్ నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ, మహిళలకు భద్రతపై భరోసా కల్పించేలా విధులు నిర్వర్తించాలని ఎస్పీ జగదీష్ ఆదేశించారు.కాగా మహిళల రక్షణ, భద్రతను మరింత బలోపేతం చేసే దిశగా జిల్లా పోలీసు శాఖ ముందడుగు వేసింది. జిల్లాలోని ఐదు సబ్ డివిజన్ల పరిధిలో ఉన్న శక్తి టీమ్స్ క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాయి.శక్తి యాప్ డౌన్‌లోడ్:..ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ఇతర రద్దీ ప్రాంతాలలో మహిళలు, యువతులకు 'శక్తి యాప్' ప్రాముఖ్యతను శక్తి టీమ్స్ వారు వివరించారు. స్మార్ట్‌ఫోన్లలో యాప్‌ను ఎలా ఇన్‌స్టాల్ చేసుకోవాలి, ఆపద సమయంలో దాన్ని ఎలా ఉపయోగించాలన్నది ప్రత్యక్షంగా చూపించారు.నిరంతర నిఘా....రద్దీగా ఉండే ప్రదేశాలలో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై నిఘా ఉంచుతూనే, పోలీసు శాఖ కల్పిస్తున్న భద్రతా సదుపాయాల గురించి అవగాహన కల్పించారు.తక్షణ స్పందన: ఏదైనా ఆపద కలిగినప్పుడు, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే శక్తి యాప్ ద్వారా లేదా డయల్ 100 ద్వారా పోలీసులను సంప్రదించాలని సూచించారు. జిల్లా ఎస్పీ సందేశం..మహిళల భద్రత కోసం సాంకేతికతను జోడించి రూపొందించిన శక్తి యాప్ ఒక రక్షణ కవచంలా పనిచేస్తుందని జిల్లా ఎస్పీ జగదీష్ పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి మహిళా తమ ఫోన్లలో ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు., తద్వారా ఏదైనా అత్యవసర పరిస్థితిలో పోలీసుల సహాయం నిమిషాల వ్యవధిలోనే అందుతుందని ఆయన భరోసా ఇచ్చారు.

